


# పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది

జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

2 లో..

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 10, సెప్టెంబర్ 2024 16 పేజీలు



## జిల్లాలో రెచ్చిపోతున్న.. మద్యం

# మాఫియా

నిద్రమత్తు వీడని ఎక్సైజ్ శాఖ

- మత్తులో ముంచెత్తుతున్న బెల్ట్‌షాపులు
- మితిమీరుతున్న మందుబాబుల ఆగడాలు
- మద్యం బాటిళ్లలో చీఫ్ లిక్కర్ మిక్సింగ్
- ఏరులై పారుతున్న కల్తీ మద్యం విక్రయాలు



**భువనగిరి, ప్రభాతవార్త :** మందుబాబుల ఆగడాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో శృతిమించుతున్నాయి. రహదారులనే అడ్డాలుగా ఎంచుకుని మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఎక్సైజ్ అధికారులు కన్నుసన్నల్లోనే అనధికారిక బార్లను నెలకొల్పుతూ విచ్చలవిడిగా మద్యం విక్రయాలను కొనసాగిస్తున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ మద్యం బాబులు రాకపోకలు సాగించేవారికి ఇబ్బందులు కలిగిస్తున్నారు. బడి .. గుడి అనే భయం లేకుండా విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. మహిళలైతే ఒంటరిగా వెళ్లడానికి భయపడుతున్నారు. కొన్ని ప్రాంతాలైతే బార్ల తరహాలో అనధికారిక సిట్టింగ్ కేంద్రాలకు దారులు నిలయంగా మారాయి. ఈ మార్గాల్లో జనం రావడానికి భయపడుతూ ప్రత్యామ్నాయ దారులు వెతుక్కుంటున్నారు. మద్యం తాగే వారి విచ్చలవిడి తనానికి అడ్డుకట్ట వేసే వారే లేకపోయారు.

జిల్లాల్లో మందుబాబుల ఆగడాలకు రోజురోజుకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. వైన్స్ షాపులకు సమీపంలో గల బహిరంగ ప్రదేశాల్లో మందు బాబులు మద్యం తాగుతూ రహదారులపై సీసాలను పగలగొడుతున్నారు. నివాస ప్రాంతాల్లో ఘర్షణలు పడుతున్న సంఘటనలు లేకపోలేదు. ఇదిలా ఉండగా జిల్లా కేంద్రమైన భువనగిరి నడిరోడ్డున ఏ డాబాలను చూసినా అనధికారికంగా సిట్టింగ్ కేంద్రాలే దర్శనమిస్తున్న సంఘటనలు లేకపోలేదు. వీటితో పాటు గల్లిగల్లీకి ఏ కిల్లి కొట్టు చూసిన బెల్ట్‌షాపు దుకాణాలే దర్శనమిస్తున్నాయి. భువనగిరి పట్టణ కేంద్రంలో మందుబాబుల ఆగడాలు రోజురోజుకు శృతిమించి పోతున్నాయి తప్ప అడ్డుకట్ట వేసే నాథుడే కరువయ్యారు. పట్టణ కేంద్రానికి సమీపంలో ఏ కొద్దిపాటి ఖాళీ స్థలం కనిపించినా మందుబాబులు తాగిపడేసి పగలగొట్టిన సీసాలే కనపడుతుండడం గమనార్హం. ఇదిలా ఉండగా



2 లో..

## సామర్థ్యాల పెంపుపై..

# ఫోకస్

- మండల నోడల్ అధికారుల నియామకం
- సందర్శన వివరాలు యాప్‌లో నమోదు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3,210 పాఠశాలలు

**ప్రభాతవార్త, సూర్యాపేట:**
ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై ప్రభుత్వము వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడంతో పాటు మన ఊరు మనబడి పథకంలో భాగంగా పాఠశాలల్లో సౌకర్యాలను కల్పిస్తున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తతీసుకుంటున్నారు. మధ్యాహ్నం బోజనం అమలు జరుగుతుంది. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు పటిష్ట చరనయలు

2 లో..



## ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ హనుమంతుకే.జెండగే

**భువనగిరి ప్రభాతవార్త:**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలందించిన ఆర్జీలను ప్రత్యేక దృష్టితో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 51 అర్జీలను స్వీకరించారు. అందులో రెవెన్యూ శాఖ 35, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 3, ఎంప్లాయిమెంట్ 2,



2 లో..

## పార్టీ మారిన ద్రోహులకు చెంపపెట్టు

-హైకోర్టును తీర్పును స్వాగతిస్తున్నాం
-త్వరలో ఉప ఎన్నికలు రావడం ఖాయం
-కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు
-మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి



2 లో..

## జిల్లాలో రెచ్చిపోతున్న మద్యం మాఫియా

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో పేరుగాంచిన పుణ్యక్షేత్రాలకు సమీపంలో పుట్టగొడుగుల్లా బెల్ట్‌షాపులను నెలకొల్పుతూ మద్యం బాబుల నుంచి అందిన కాడికి నిట్టనిలువునా దోచుకుంటున్నారు. ప్రధానంగా ఈ పరిస్థితి భువనగిరి, యాదగిరిగుట్ట, వలిగొండ, ఆలేరు మండలాల్లో కొట్టొచ్చినట్లు అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుంది. రామన్నపేట, ఆలేరు, మోటకొండూర్, రాజాపేట, అడ్డగూడూరు, బొమ్మలరామారం, తుర్కపల్లి తదితర మండలాల్లో బెల్ట్‌షాపుల నిర్వాహకుల ఆగడాలకు అంతే లేకుండా పోవడంతో గ్రామాల్లో తరుచూ శాంతిభద్రతలకు విఘాతం తలెత్తే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాగా జిల్లాలోని అధికార పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్యే ప్రజల ఆరోగ్యాన్ని పీల్చి పిప్పి చేస్తున్న కల్తీ మద్యాన్ని నిరోధించాలంటూ సాక్షాత్తు జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారులతోఒ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న బెల్ట్‌షాపులపై ఉక్కుపాదం మోపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన యాదాద్రి జిల్లాలో మాత్రం ఎక్సైజ్ అధికారులు నిద్ర మత్తులో జోగుతున్న తీరుపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**-జోరుగా మద్యం కల్తీ విక్రయాలు**

జిల్లాలో ఏ గల్లీలో నిర్వహిస్తున్న బెల్ట్‌షాపుల్లో కల్తీ మద్యం అమ్మకాలే జరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని కొంతమంది మందుబాబులు ఆరోపిస్తున్నారు. ఎక్కువ ధరలు కలిగిన మద్యం సీసాల్లో నీళ్ళతో పాటు ఛీఫ్ లిక్కర్ మందును నింపుతూ కల్తీ దందా చేస్తున్నారంటూ పేర్కొంటుండటం గమనార్హం. లిక్కర్ కంపెనీలో నుంచి నాణ్యతతో వస్తున్న స్కాచ్ బాటిళ్ళు, అధిక ధరలు కలిగిన మద్యం సీసాలను కల్తీ చేస్తున్నారంటూ చెబుతుండడం గమనార్హం. ఈ సీసాల మూతలను ఒడుపుతో తొలగించి అందులో నుంచి కొంత మద్యాన్ని పక్కన బెట్టి ఆ స్థానంలో తక్కువ ధర ఉన్న ఛీఫ్ లిక్కర్‌ను మిక్స్ చేస్తున్నారంటూ చెబుతున్నారు. వాసన రాకుండా నీళ్ల కలుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**-రైడింగ్ పేరిట వైన్‌షాపుల వ్యాపారుల దౌర్జన్యం**

అక్రమ మద్యం వ్యాపారులపై ఆబ్కారీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేయాలి కానీ సంబంధించిన శాఖ అధికారులు మామూలుగా ఉండడంతో సిండికేట్ అయిన వైన్‌షాపుల యజమానులు యూనిఫాం లేని ప్రత్యేక ప్రైవేటు సైన్యం ఏర్పాటు చేసుకున్నారు. బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్న వారిపై అనుమానం వచ్చిందంటే, యూనిఫామ్ లేని ఆ ప్రైవేటు సైన్యం రంగంలో దిగుతుంది. ఇంట్లో మహిళలు, యువతులు, చిన్న పిల్లలు ఉన్నా సరే నేరుగా ఇండ్లల్లో చొరబడి రైడింగ్ పేరిట దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. దీనిపై పలువురు బాధితులు న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన సందర్భాలు జిల్లాలో వెలుగు చూసిన సంఘటనలు లేకపోలేదు.

## సామర్థ్యాల పెంపుపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

తీసుకుంటున్నారు. ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టిన తర్వాత విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఉపాధ్యాయుల కొరత కూడా తీరడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. ఈ నేపథనయంలో విద్యార్థుల్లో చదవడం, రాయడంలో సామర్థ్యాలను పెంచేందుకు గాను తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. గత రెండు విద్యా సంవత్సరాలుగా తొలిమెట్టు కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. కరోనా సమయంలో పాఠశాలలు సక్రమంగా నడవక విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు లేకుండా పోయాయి. రాయడం, చదవడంలో వెనక పుడుతున్నారు. ఈ క్రమంలోనే తొలి మెట్టు కార్యక్రమాన్ని అమలు చేయడంతో విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుకు తోడ్పతుంది. తొలిమెట్టు పర్యవేక్షణ నిమిత్తం విద్యాశాఖ మండల నోడల్ అధికారులను నియమించింది. విద్యార్థుల్లో అభ్యసన సామర్యాథలను పెంపొందించేందుకు పాఠశాలల నిర్వహణ మెరుగుపరిచే లక్ష్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మండల స్థాయి నోడల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు చదవడం, రాయడంలో నైపుణ్యాలు సాదదించాల్సి ఉంటుంది. లేని పక్షంలో చదివినే చదువుకు సార్థకత లేకుండా పోతుంది. ప్రతి విద్యార్థి చదవడం, రాయడంలో సామర్థ్యాలను పెంచుకున్నప్పుడే భవిష్యత్తు బాగుంటుంది. ఈ నేపద్యంలో తొలిమెట్టును పక్కాగా అమలు చేస్తున్నారు. ఆగస్టు 29న ఎమ్ఎన్ ఓలకు హైదరాబాదులో విధుల నిర్వహణలో భాగంగా అవగాహన సదస్సును నిర్వహించారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 71 మంది మండల నోడల్ అధికారులు శిక్షణకు హాజరయ్యారు. ప్రతి మండల నోడల్ అధికారి వారానికి రెండు పర్యాయాలు మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను తనిఖీలు చేయాలి. ఉపాధ్యాయులు బోధించే విధానాలను పరిశీలించాలి. బోధన మెలకువలపై సూచనలు సలహాలు ఇవ్వాల్సి ఉంటుంది. సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక, 81 ప్రాథమికోన్నత, 217 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1,126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నాయి. పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక, 70 ప్రాథమికోన్నత, 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2,314 ప్రాథమిక, 279 ప్రాథమిక ఉన్నత, 617 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో తొలిమెట్టు ఎఫ్ఎల్ ఎన్ అమలు చేస్తున్నారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో లిప్, లర్నింగ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపుతో పాటు విద్యా ప్రమాణాల పెంపుకు ప్రభుత్వం, అధికారులు కృషి చేస్తున్నారు. నోడల్ అధికారులు పాఠశాలలను సందర్శించిన వివరాలను వెంటనే యాప్‌లో అప్లోడ్ చేస్తున్నారు. విద్యాశాఖ ఉన్నత అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారము అందుతుంది. శిక్షణలో నేర్చుకున్న విషయాలను పాఠశాలలు తనిఖీ చేసినప్పుడు నోడల్ అధికారులు ఉపాధ్యాయులకు తెలియజేస్తున్నారు. అవగాహన కల్పిస్తున్నారు. వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుండడంతో ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. మధ్యాహ్న భోజనాన్ని కూడా పకడ్బందీగా అమలు చేస్తూ విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచుతున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుండడంతో ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. మధ్యాహ్న బోజానాన్ని కూడా పకడ్బందీగా అమలు చేస్తూ విద్యార్థులు హాజరు శాతాన్ని పెంచుతున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుండడంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతమై ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తయారవుతున్నాయి. ఉపాధ్యాయుల బదిలీల, పదోన్నతులు నిర్వహించడంతో అన్ని పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్య తగ్గింది. దీంతో ఆశించిన విద్యా ప్రమాణాలను సాధించే అవకాశం కలిగింది. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కూడా ప్రభుత్వము కల్పించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నత అధికారులు ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ కల్పించటమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది.

## ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త

ప్రత్యేక అధికారులు రానున్న రెండు నెలలు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిలిత సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో చిన్న చిన్న పనులు చేసేందుకు గాను పంచాయతీ కార్యదర్శులకు అడ్వాన్స్ తీసుకునే సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రత్యేక



అధికారులు మంగళవారం ఒక గ్రామాన్ని సందర్శించాలని గ్రామంలో పారిశుద్ధ్యం తాగునీరు, సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీకి తప్పనిసరిగా గడ్డి కోసే యంత్రాన్ని కొనుగోలు చేయాలని పిచ్చి మొక్కలన్నిటిని తీసేయాలని చెత్తను సేగిరిగేషన్ షెడ్లలో వేయాలని చెప్పారు. ప్రజావాణిలో స్వీకరించిన అన్ని ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని పాతవి 15 రోజుల్లో పరిష్కరించాలని చెప్పారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. మున్సిపాలిటీలలో సైతం మున్సిపల్ కమిషనర్లు పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులు రక్షిత తాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని జిల్లా అధికారులకు కొన్ని వార్డులను తనిఖీ చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్రను కోరారు. తాగునీరు లీకేజీ కాకుండా చూడాలని శానిటేషన్ విషయంలో రాజీ పడవద్దని ఆయన చెప్పారు. నియోజకవర్గాలలో పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధికై నియమించబడిన ప్రత్యేక అధికారులు మరోసారి వారికి కేటాయించిన పాఠశాలలు, ఆసుపత్రులు తిరిగి నివేదిక ఇవ్వాలని అన్నారు. మొదటి విడత పాఠశాలలో చేపట్టిన పనులను బుధవారం నాటికి పూర్తి చేయాలని రెండో విడతలో భాగంగా కిచెన్ షెడ్లు కంప్యూటర్ ల్యాబ్‌లు మరమ్మత్తులపై దృష్టి సారించాలన్నారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో తప్పనిసరిగా పారిశుద్ధ్యంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం పురోగతిలోకి రావాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఎఫ్ఓ రాజశేఖర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజలక్ష్మి, డిఆర్డిఓ శేఖర్‌రెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డివోలు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అటవీ శాఖ 2, పంచాయతీరాజ్ 2, రోడ్లు భవనాలు, నీటిపారుదల, పోలీస్, గృహ నిర్మాణ, లీడ్ బ్యాంక్, జిల్లా పరిషత్, ఎక్సైజ్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి శోభారాణి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త



పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది నినదించడమే కాకుండా తన జీవితాన్నంతటిని తెలంగాణకు త్యాగం చేసిన గొప్ప వ్యక్తి ప్రజాకవి కాళోజి నారాయణరావు అని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకోని సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవం సందర్భంగా ఆయన ప్రజా కవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా ప్రజలలో రాజకీయ, సాంఘీక చైతన్య స్ఫూర్తిని కలిగించారని స్వతంత్ర ఉద్యమంలోనే కాకుండా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని జైలుకు సైతం వెళ్లాడని అన్నారు. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సైతం ఆయన పాల్గొన్నారని అలాగే గ్రంథాలయోద్యమం, స్వాతంత్ర్యోద్యమం, సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడిగా ఎన్నికై ప్రజలకు సేవలు అందించారని తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షునిగా పనిచేశారని నిజాం నిరంకుశ పరిస్థితులు ఎండగట్టిన ధీరుడు కాళోజి నారాయణరావు అని అన్నారు. కాళోజి నారాయణరావు రచించిన నా గొడవ తో పాటు అనేక రచనలు చేశారన్నారు. అలాంటి మహానీయున్ని స్ఫూర్తిగా తీసుకోని ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పార్టీ మారిన ద్రోహులకు చెంపపెట్టు

**నల్లగొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ బీఫారంపై పార్టీ మారిన ద్రోహులకు చెంపపెట్టులా హైకోర్టు తీర్పు వచ్చిందని ఆ తీర్పును స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి తెలిపారు. మహాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంపై నమ్మకం పెరిగేలా తీర్పు ఉందన్నారు. ప్రజాకోర్టులో కూడా ద్రోహులకు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద ్ధంగా ఉన్నారని వారిపై అనర్హత వేటు పడటం ఖాయమన్నారు. తెలంగాణ త్వరలో ఉప ఎని ్నకలు రావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నాయకులు కటికం సత్తయ్యగౌడ్, కరీంపాషా, నల్లగొండ మండల అధ్యక్షులు దేప వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*కట్టంగూర్, సెప్టెంబర్ 9,(ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి కట్టంగూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ మన్నె పంగ శ్రీను అందించిన వివరాల ప్రకారం మండలంలోని అయిటపాములకు చెందిన గండమల్ల మధు(25) చిట్యాలలో ప్రయివేట్ ఉద్యోగం చేస్తున్నాడు. డ్యూటీ కొరకు ఆదివారం రాత్రి తన అపాచీ టిఎస్ 074హెచ్‌ఎక్స్ 4252 నెంబర్‌గల దానిపై వెళ్లి మార్గమధ్యంలో ఎస్ఎల్‌బిసి కెనాల్ సమీపంలోకి వచ్చేసరికి ముందుగా వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో మధు తీవ్రంగా గాయపడ్డి అక్కడికక్కడే చనిపోయాడు. ఈమేరకు మృతుని తండ్రి గండమల్ల నర్సింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

**మాజీ జడ్పీటీసి మాద పరామర్శ...** కాగా అయిటిపాముల గ్రామానికి చెందిన గండమల్ల మధు రోడ్డు ప్రమాదంలో మరణించగా మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్‌లు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## కాళోజీ రచనలు యువతకు స్ఫూర్తిదాయకం

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9:*



ప్రజా కవి కళోజీ సత్యనారాయణరావు రచనలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని హాలియా మున్సిపాల్ ఛైర్‌పర్సన్ యడవల్లి అనుపమ నరేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో కాళోజీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాకవిగా తెలంగాణ వైతాళికుడిగా, రచయితగా జీవితమే ఉద్యమంగా, ఉద్యమమమే ఊపిరిగా జీవించిన మహోన్నతుడు కాళోజీ అని కొనియాడారు. అయన రచనలు సామాజిక చైతన్యానికి స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని యువతకు అదర్శంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపాల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, కౌన్సిలర్లు దేపావత్ ప్రసాద్‌నాయక్, తక్కెళ్లపల్లి సైదులు, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో గ్రాఫర్‌కు అర్థిక సహాయం అందజేత

*హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 9:*



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఫొటో గ్రాఫర్ వెంగన్నగూడెం రవికి అనుముల మండల ఫొటో గ్రాఫర్లు అర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా మండలంలోని ఫొటో గ్రాఫర్లు కలిసి సేకరించిన 20,800 రూపాయలను నల్లగొండ జిల్లా గౌరవ సలహాదారులు చవ్వా వెంకట్‌రెడ్డి, నల్లగొండ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పసుపులేటి కృష్ణ అధ్వర్యంలో సోమవారం అన్‌లైన్ ద్వారా రవికి డబ్బులను పంపించారు. ఈసందర్భంగా సహాయం అందజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కోశాధికారి లింగాల సైదులు, నక్క జానయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను చైతన్య పరిచిన ప్రజాకవి కాళోజీ

*కట్టంగూర్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



పుట్టుక నీది...చావు నీది...బతుకంతా దేశానిదే...అంటూ తెలంగాణ యాసలో ప్రజలను చైతన్య పరిచిన ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు అని ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపిడిఓ మాట్లాడుతూ తెలంగాణ భాషా దినోత్సవాన్ని కాళోజీ జయంతిగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ భాషకు,సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ నారాయణరావు చేసిన సేవలు మరువలేనివని, కాళోజీ రచనలను మననం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, రాంమోహన్, సైదులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజావాణి

*కట్టంగూర్,సెప్టెంబర్ 9,(ప్రభాతవార్త*



ప్రజాసమస్యల పరిష్కారానికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టిందని మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి ప్రజా సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఈసందర్భంగా ఎలాంటి ఫిర్యాదులు అందలేదన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్ఎఈ జమీల్, ఎపిఓ కడియం రాంమోహన్, మండలంలోని వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పలువురికి కుటుంబాలకు చిరుమర్తి పరామర్శ

*కట్టంగూర్, సెప్టెంబర్ 9,(ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సోమవారం పరామర్శించారు. తొలుత మల్లారం గ్రామానికి చెందిన ఎర్ర బక్కయ్య అనారోగ్యం కారణంగా మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన అయిటిపాములకు చెందిన గండమల్ల మధు మృతదేహానికి పూలమాల వేసి కుటుంబసభ్యులను ఓదార్చారు.మల్లారం గ్రామానికి చెందిన అబ్బగోని రాంబాబు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వెంట మాజీ జడ్పీటిసి తరాల బలరామ్, మాజీ సర్పంచి దాసరి సంజయ్,పెద్ది మల్లేష్, బెల్లి సుధాకర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

## అగి ఉన్న బొలెరోని ఢీకొట్టిన లారీ: ఇద్దరు మృతి..మరొకరికి తీవ్రగాయాలు

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*





దామరచర్ల మండలం బొత్తలపాలెం వద్ద నార్కట్‌పల్లి-అద్దంకి హైవేపై సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రోడ్డు ప్రక్కన నిలిపి ఉన్న బొలెరో వాహనాన్ని వేగంగా వచ్చిన డిసిఎం వాహనం ఢీకొట్టి బోల్తాపడింది. వాడపల్లి పోలీసులు,స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవరకొండ మండలం కొండభీమనపల్లి గ్రామానికి చెందిన పంబాల అధిత్య(21), దేవరకొండవాసి మహమ్మద్ రిజ్వాన్(36)లు బొత్తలపాలెం వద్ద రోడ్డు ప్రక్కన నిలబడి టాటా నెట్‌వర్క్ కేబుల్ జాయింట్ చేస్తున్నారు.ఈ క్రమంలో మిర్యాలగూడ నుండి గుంటూరు వైపు వేగంగా వెళ్తున్న డిసిఎం వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అధిత్య అక్కడికక్కడేమృతి చెందగా, రిజ్వాన్ అసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. అదే డిసిఎం బొలెరో వాహనాన్ని ఢీకొట్టగా బోలెరో వాహనంబోల్తాపడి అందులో ఉన్న ఎర్ర జాషువాకు తీవ్రగాయాలు కాగా ఏరియా అసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.

## 26 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

అక్రమంగా తరలించేందుకు సిద్దంగా ఉన్న 26 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని, వాహనాన్ని పట్టుకున్నట్లు మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన అంగోతు హరి పలువురు వద్దతక్కువ ధరకు సేకరించిన ప్రజాపంపిణి బియ్యాన్ని సోమవారం తెల్లవారుజామున మరో చోటికి తరలించేందుకు సిద్ధం కాగా సమాచారంతెలుసుకున్న పోలీసులు సిబ్బందితో దాడి చేసి బియ్యాన్ని, వాహనాన్ని అదుపులోకి తీసుకొని నిందితుని అరెస్ట్ చేసినట్లు సిఐ తెలిపారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని మహిళా మృతి

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త:*

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళా మృతి చెందిన సంఘటన సోమవారం భువనగిరి మండలంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మండలంలోని మన్నెవారిపంపు గ్రామానికి చెందిన గంగాదేవి గోపమ్మ(62) వ్యక్తిగత అవసరాల నిమిత్తం భువనగిరికి వెళ్లేందుకు మన్నెవారి పంపు గ్రామ బస్ స్టేజి వద్ద రోడ్డు దాటుతుండగా తుర్కపల్లి నుండి భువనగిరికి వెళ్తున్న ద్విచక్ర వాహనం టీఎస్ 30 ఎఫ్ 8455 అతివేగంగా వచ్చి గోపమ్మను ఢీకొట్టగా తలకు బలమైన గయామై తీవ్ర రక్తస్రావం జరుగుతుండడంతో స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఏరియా అసుపత్రికి తరలించారు. పరిశీలించిన డాక్టర్ గోపమ్మ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు గంగాదేవి వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సంతోష్ కుమార్ చెప్పారు.

## ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

విఘ్ననాథుడు వినాయకుని నవరాత్రి ఉత్సవాలను మండలమంతటా ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.తీరైన మండపాలలో గణనాథుని ఏర్పాటు చేసి భక్తిగా పూజార్చనలను నిర్వహించి తమ జీవితాలలో ఉన్న కష్టాలను తొలగించి విజయాలను కలిగించాలని పూజించారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేగట్టె నవీన్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు.అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, మాజీ దేవస్థాన ధర్మకర్తలు, కోఆప్షన్ సభ్యులు మరియు కుల పెద్దలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోదాడ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా

–మల్లయ్య యాదవ్‌కు కాంగ్రెస్ నాయకుల సవాల్

**కోదాడ ప్రభాతవార్త:** గత ఐదు సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో కోదాడ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గత ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ హయాంలో కోదాడ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీలలు సవాల్ విసిరారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ఐదు సంంవత్సరాలలో మల్లయ్య యాదవ్ కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచి చేసిన పరిపాలనను మరచి నేడు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ఓర్వ లేక చౌకబారు విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్షపాత్రను సక్రమంగా పోషిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు తగిన సూచనలు ఇవ్వాలంటూ హితవు పలికారు. ఒకటి రెండు రోజులు స్థానికంగా లేకపోయినా ఎప్పటికప్పుడు అధికారులను ప్రజాప్రతినిధులను హెచ్చరిస్తూ



సహాయ కార్యక్రమాలను ఆపకుండా ఉండేవిధంగా ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారన్నారు. తమ పరిపాలనపై ప్రభుత్వంపై ఇష్టా రీతిన మాట్లాడితే సహంచేది లేదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి స్వామి నాయక్, వంటి పులి శ్రీనివాస్, ఖధీర్, చందు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముక్త్యాల బ్రాంచ్ కాలువకు వెంటనే నీటి విడుదల చేయాలి

కోదాడ ప్రభాతవార్త:



ముక్త్యాల బ్రాంచ్ పరిధిలోని హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గాలలో వరి నాట్లు పూర్తి కానందున ముత్యాల బ్రాంచ్ కెనాల్‌కు వెంటనే నీరు విడుదల చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లేక వరినాట్లు ఆగుతున్నవని, తక్షణమే విద్యుత్తు కూడా పునరుద్ధరణ చేసేందుకు విధిగా కృషి చేయాలని కోరారు. నార్లు ముదిరిపోతునందున తక్షణమే నీటి విడుదల చేసేందుకు చొరవ తీసుకొని రెండు నియోజకవర్గాల పరిధిలో వరి నాట్లు పూర్తయ్యేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా రామచంద్రపురం వద్ద సాగర్ కెనాల్‌కు పడిన గండిని వెంటనే మరమ్మతులు పూర్తి చేసి ఎడమ కాలువకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని, దాదాపుగా 30శాతం పరినట్లు పూర్తికాలేదు, నార్లు ముదిరిపోయి దిగుబడి తగ్గే అవకాశం ఉన్నందున కాలువ పనులను తక్షణమే పూర్తి చేసే విధంగా నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని నీరు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

కోదాడ ప్రభాతవార్త:



తెలంగాణలో ఉన్న రెండు కోట్ల మంది బీసీల సాక్షిగా హామీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాళ ధనంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం కోదాడ ఆర్డిఓకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ జనగణలలో కుల గణన చేపట్టాలని, ఎందుకు బీజేపీ పార్టీ బీసీ కులగణను వ్యతిరేకిస్తుందో బీసీ జాతికి వివరణ ఇచ్చుకోవాలన్నారు. యుద్ధ ప్రాతిపకన రాష్ట్రంలో కులగణన చేపట్టాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికల జరపాలన్నారు. బీసీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రీయంబర్స్మెంట్, పాత బకాయిలు చెల్లించాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి వెంకట రమణాచారి, నిగిడాల వీరయ్య, దేశగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

మునగాల ప్రభాతవార్త:



మునగాల మండల కేంద్రంలోని స్థానిక శాఖ గ్రంథాలయంలో ప్రజాకవి కాలోజీ నారాయణరావు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, రిటైర్డ్ ఐఏఎస్ ఎం.వి.రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ముందుగా కాళోజి నారాయణరావు జయంతిలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నేటితరం సంస్కృతి సాంస్కృతిక వారసత్వం గురించి తెలుసుకోని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. బీఆర్ఎస్ జిల్లా నాయకులు, కందిబండ సత్యనారాయణ, ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ కోదాడ, నాఇరెడ్డి ఉప్పల యుగేందర్ రెడ్డి, ఉడుం కృష్ణ, అర్వపల్లి శంకర్, గంధం సైదులు, గ్రంథాలయ అధికారి దేవబత్తిని లలిత దేవి, చిల్లంచర్ల ప్రభాకర్, పాఠకులు ఈట పవన్, భాస్కర్ ఉపేందర్, సాయికుమార్, మోహన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు శుభ పరిణామం

మునగాల ప్రభాతవార్త:

నేడు తెలంగాణ హైకోర్టు పార్టీ ఫిరాయింపుచేసిన ఎమ్మెల్యేలపై ఇచ్చిన తీర్పు శుభ పరిణామమని మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిది నెలల క్రితం జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరొక పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ, బీజేపీ పార్టీలు హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో సోమవారం తెలంగాణ గౌరవ హైకోర్టు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేపై నాలుగు వారాలలోగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ శాసనసభ స్పీకర్ కార్యాలయంకు ఆదేశాలు ఇవ్వడం, అదేవిధంగా స్పీకర్ తగు చర్యలు సకాలంలో తీసుకోకపోతే ఈ కేసును హైకోర్టు సుమోటాగా తీసుకుని విచారణ చేపడతామనడం అభినందించదగ్గ విషయమని, ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పును ఉల్లంఘించి, బీఫాం ఇచ్చిన పార్టీలను వదిలి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసి పార్టీలు మారే ప్రజాప్రతినిధులకు ఈ తీర్పు చెంపచెట్టు లాంటిందని, అభివృద్ధి పేరుతో ఇతర పార్టీలకు వెళ్లడం దుర్మార్గమని, ఇలా పార్టీలు ఫిరాయించే ఎమ్మెల్యేలను మిగిలిన ప్రజాప్రతినిధులపై, అనర్హత వేటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, ఇలాంటి తీర్పులతో సామాన్యులకు సైతం న్యాయస్థానాలపై మరింత నమ్మకం, గౌరవం కలుగుతుందని, ఈ తీర్పు చారిత్రక ఘట్టమని అభిప్రాయపడ్డారు.

## కోదాడ వార్త



## విద్యార్థులు ఒత్తిడికి లోను కావద్దు

నడిగూడెం,సెప్టెంబర్09,ప్రభాతవార్త :



స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం ఇంటర్ విద్యార్థులకు పల్లెదవాఖానా డాక్టర్ హరినాథ్ ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోను కావద్దని అన్నారు. ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలన్నారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని మానసిక సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించాలని అన్నారు. ఆందోళన, ఒంటరితనం, ఒత్తిడి, నిరాశ ఉన్నట్లయితే టెలిమానస్ టోల్‌ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేసి మానసిక వైద్యులను సంప్రదించి తగు సూచనలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్సు నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ క్రిష్టమూర్తి, ఏఎన్ఎంలు సుజాత, సునీత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

నడిగూడెం,సెప్టెంబర్09,ప్రభాతవార్త :



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ బాషా దినోత్సవం సందర్భంగా జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీవో సయ్యద్ఇమామ్, కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌నాయక్, లెక్చరర్‌లు కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో స్వాతంత్ర్య పోరాటంలో కాళోజి చురుకైన పాత్ర పోషించారని అన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడి పోరు సాగించారని అన్నారు. ఆయన ఆశయాలు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం

**నడిగూడెం,సెప్టెంబర్09,ప్రభాతవార్త:** మండలం లోని చెన్నకేశవాపురం గ్రామంలో సోమవారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. సీఎస్ఈ ఆరోగ్య శిభిరం వారు పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడంతో ప్రజలు జ్వరాల భారిన పడుతున్నారు. వేల



రూపాయలు ఖర్చు చేస్తూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతూ నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో వైద్యశిభిరం నిర్వహించి పరీక్షలు చేశారు. ఇండ్ల వద్దకు వెళ్లి రోగులకు పరీక్షలు నిర్వహించారు. సీఎస్ఈ సెంటర్ నిర్వహకులు మేకల నాగరాజు మాట్లాడుతూ .. అర్హత ఉన్నవారు లేబర్‌కార్డు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ క్యాంపు కో.ఆర్డినేటర్ రాకేష్, వినయ్, సతీష్, కార్తీక్, భీమరాజు, నాగరాజు, వీరస్వామి, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి జీవితం దేశానికి ఆదర్శం

**మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:** అస్తిత్వం కోసం జాతిని జాగృతం చేసిన ప్రజాకవి, మహనీయుడు కాళోజీ నారాయణరావు అని, ఆయన జీవితం దేశానికే ఆదర్శమని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం కాళోజీ జయంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నైతిక విలువలు, మానవత్వం అంతరించి పోతున్న ప్రస్తుత తరుణంలో కాళోజి వంటి మహనీయులు మళ్ళీ పుట్టాలని సందర్భంగా రవీంద్రకుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజినేని వెంకటేశ్వరరావు, చింతపల్లి సుభాష్, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, గాజుల రాజేష్, వేముల రాజు, రమావత్ మోహన్ కృష్ణ, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రమావత్ తౌర్య నాయక్ మృతి బాధాకరం

**ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:** డిండి మండలం పోల్య నాయక్ తండాకు చెందిన రమావత్ తౌర్య నాయక్ సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ వెంటనే దేవరకొండ పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తౌర్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. తౌర్య మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వెంట రాజినేని వెంకటేశ్వరరావు, చింతపల్లి సుభాష్,బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## అక్షర పురస్కారాలకు దరఖాస్తులు

**ప్రభాతవార్త, సూర్యాపేట:**అక్షర ఫౌండేషన్ సూర్యాపేట, ఎన్జీవోస్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభకనబరుస్తున్న వ్యక్తులకు తెలంగాణ రాష్ట్ర స్థాయి అక్షర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అక్షర ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి తెలిపారు. ఈ పురస్కారాలకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్య, ఉద్యోగ, వైద్య, క్రీడా, సాంస్కృతిక, కళా, సాహిత్య, పర్యావరణ, సాంకేతిక, సామాజిక రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు అర్హులని తెలిపారు. వారు సాధించిన విజయాల పేపర్ కట్టింగ్స్, జిరాక్స్‌లు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు 2, పూర్తి బయోడేటా 16-09-2024లోపు అక్షర ఫౌండేషన్, ప్లాట్ నెంబర్ 59, జియోఆర్ టౌన్ షిప్, కీర్తి నగర్, సూర్యాపేట దరఖాస్తులు పంపాలని కోరారు. పూర్తి వివరాలకు 9573263625, 9492188878ను సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పు నాగయ్య, సోల్తేటి ఉపేంద్రాచారి, సుభాష్ చంద్రబోస్, నెల్లుట్ల పాపయ్య, రుద్రాంగి కాళిదాసు, షేక్ యూనుస్, సైదులు, బత్తుల దామోదర్ రెడ్డి, తుంగతుర్తి జనార్ధన చారి, అనుముల వెంకటేశ్వర్లు, షేక్ నజీర్ భాష, గౌరిశెట్టి అప్పారావు మొదలగు వారు పాల్గొన్నారు.

## వీటి కాలనీలో వినాయకుడికి ప్రత్యేక పూజలు

**చిట్యాల, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:**

చిట్యాల పట్టణంలోని వెంకటేశ్వర హిల్ కాలనీలో వీటి యూత్ ఆధ్వర్యంలో పదమూడోవ వార్షికోత్సవ వినాయక ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను, అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ యువజన సంఘం సభ్యులు జడల మహేందర్, గుంటోజు మణికంఠ, చింతపల్లి నరేష్, జమాండ్ల మహేందర్, జడల సాయిరాం, ఐతరాజు సాయి, జడల నవీన్, జడల ఈశ్వర్, రావుల వినయ్, సమీర్ పాల్గొన్నారు.

## దోమల నివారణపై దృష్టి సారించాలి

**నడిగూడెం,సెప్టెంబర్09,ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెంలో సోమవారం త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలను చేపట్టారు. ఆల్ఫాసైఫర్‌మెత్రిన్ స్ప్రే చేశారు. ఈ సందర్భంగా కోదాడ డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో నిరంజన్ మాట్లాడుతూ .. దోమల నివారణపై దృష్టి సారించాలని అన్నారు. ఏసీఎం స్ప్రేను పరిశీలించిన తరువాత దోమలు గుడ్లు పెట్టకుండా నశింపచేయవచ్చునని అన్నారు. దోమల ద్వారా డెంగ్యూ మలేరియా చికెన్‌గున్యా, మెదడువాపు, బోధకాలు, వ్యాధులు వ్యాపిస్తున్నందున వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత అవసరమని అన్నారు. గురుకుల పాఠశాలలో ఏసీఎం స్ప్రేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్, డీపీఎంవో అమర్‌కుమార్, పల్లె దవాఖానా డా.హరినాథ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎం సుజాత, సునీత, లక్ష్మి, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించాలి

**నడిగూడెం,సెప్టెంబర్09,ప్రభాతవార్త :**

స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్చిన నేపథ్యంలో సౌకర్యాలను కల్పించాలని బీఆర్ఎస్‌నాయకులు కోరారు. సోమవారం ఆసుపత్రిని తనిఖీ చేసిన అనంతరం మాట్లాడారు. ల్యాబ్ టెక్నీషియన్‌ను నియమించాలని కోరారు. రోగులకు కావాల్సిన మందులను



అందుబాటులో ఉంచాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడంతో విష జ్వరాలకు లోనై మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, తదితర వ్యాధులు వ్యాపిస్తుండడంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడా సౌకర్యాలను కల్పించి ఇబ్బందులను తీర్చాలని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో వేలాది రూపాయలు వెచ్చించి వైద్యం చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 30 పడకల ఆసుపత్రికి తగిన విధంగా గదులను ఏర్పాటు చేసి కావాల్సిన వైద్యులను, సిబ్బందిని నియమించాలని కోరారు. ప్రభుత్వం స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనంతుల ఆంజనేయులు, బొల్లం శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, జలీల్, మాజీ సర్పంచ్ యాపాకుల వీరస్వామి, సీతయ్య, భువనగిరి ఉపేందర్, వెంకటేశ్వర్లు, గురువయ్య, గురుస్వామి, కాసాని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

**కోదాడ ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో వరద బాధిత కుటుంబాలకు సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు బండారు కవిత అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వరద విపత్తు కారణంగా అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయాయని, వారికి తమ ఫౌండేషన్ ద్వారా సాయాన్నందించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఫౌండేషన్ తరపున అవసరమైన సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, పుల్లారావు, బాలరాజు, శ్రీనాథ్, అచుత్యరావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

**రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేత**



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఆ గ్రామంలోని మృతుడి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆపార్టీ శ్రేణులతో కలిసి హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. మృతుడి కుమార్తె ఉమ ఉన్నత చదువులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, నాయకులు ఆవుల సుందర్, బీరం రత్నారెడ్డి, మెట్టు వెంకటేశం, వలిగొండ సోమయ్య, వలిగొండ సత్యనారాయణ, మిద్దె వెంకటేశం, గంధంరాజ్ కుమార్, పొలిమెర దశరథ, రుద్రారపు శంకరయ్య, మెట్టు నర్సింహ, పొలిమెర శంకర్‌బాబు, ఎర్ర వెంకన్న, పొలిమెర పరమేష్, తదితరులు ఉన్నారు.

## గణనాథుడి మండపం వద్ద భక్తులకు అన్నదానం

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:**



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని వినాయక కాలనీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుడికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ వార్డు సభ్యురాలు మామిడి నగేష్‌గౌడ్ లావణ్య తమ సోదరులు మామిడి శంకరయ్య పార్వతమ్మ, మామిడి లక్ష్మీనారాయణ నవ్య దంపతులతో కలిసి సోమవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని వారు ప్రారంభించి స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిదేవుడిగా భక్తుల నీరాజనాలు అందుకునే వినాయకుడి ఆశీస్సులతో విఘ్నాలను అధిగమించుదామని అన్నారు. అనంతరం కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సన్మానించారు.

## టెండర్‌దారునికి ఘనసన్మానం

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు ఆర్చి వద్ద యల్లారెడ్డిగూడెం గ్రామం వద్ద కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు కొరకు పాటపాడి టెండర్ దక్కించుకున్న వ్యక్తి సమయానికి డబ్బు కట్టలేక పోయినప్పటికీ రెండవ టెండరుదారునిగా నిలిచిన గ్రామానికి చెందిన కల్లూరి శ్రీను ఆ టెండర్‌ను దక్కించుకోవడమే కాకుండా అందరూ ఆశ్చర్యపోయేలా టెండర్ విలువలో 80 శాతం మొత్తాన్ని నగదు రూపకంగా కట్టడంతో పాటు మిగతా 20 శాతం డబ్బుకు తన ఆస్తులను మార్ట్‌గేజ్ చేసి అందరికీ ఆదర్శంగా నిలిచిన శ్రీనును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఆయనను మండల తహశీల్దార్, ఎంపిడిఓ మరియు అధికారులు కూడా ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, స్థానిక నాయకులు,గ్రామస్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప నగర్‌లో ఘనంగా వినాయక పూజలు

**చండూరు,9సెప్టెంబర్,(ప్రభాతవార్త):**

చండూరు మున్సిపాలిటీలో గల అయ్యప్ప నగర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవంలో భాగంగా మూడవరోజు పూజా కార్యక్రమంలో బుచ్చాల ప్రవీణ్ స్వాతి దంపతులు పూజా కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.స్వామివారికి పువ్వులు ,నైవేద్యం సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజ నిర్వహించి ,అనంతరం మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,అందరూ ఆయురారోగ్యాలతో ,అష్టైశ్వర్యాలతో ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని, పూజలో తొలిపూజ అందుకున్న వినాయకుడు అన్ని విఘ్నాలు తొలగించి వ్యాపారాలు సమృద్ధిగా జరిగేలా చూడాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న, సరికొండ వెంకన్న, పన్నాల లింగయ్య, భీమనపల్లి శేఖర్,భూతరాజు దశరథ,బోయపెల్లి హనుమంతు,టీచర్ గురజాల ధనయ్య,అయ్యప్పనగర్ అధ్యక్షుడు నలపరాజు సతీష్,బుచ్చాల ప్రవీణ్, కారింగు ఆంజనేయులు,కొయ్యిగూడ అనిల్, బోడ అంజనేయులు, బొమ్మగాని నరేందర్, అమరేందర్,నల్లగిన్నెల సతీష్, బద్దెల శ్రీను, పులకరం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు వార్త

# గ్రామాభివృద్ధి కమిటీల ఏర్పాటు

**నాంపల్లి,9సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



నాంపల్లి మండల కేంద్రంలోని నక్క సునంద ఫంక్షన్‌హాల్‌లో కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గ్రామాభివృద్ధి కమిటి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి, జిల్లా నాయకులు,మాజీ ఎంపిపి పూల వెంకటయ్య,కుంభం కృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి, గజ్జల శివారెడ్డి,శీలం జగన్మోహన్‌రెడ్డి, ఋషిపాక సంజీవ,నారాయణరెడ్డి,దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి,ఎస్‌కె చాంద్‌పాషా ,పెద్దిరెడ్డి మోహన్‌రెడ్డి,వీరమల్ల నాగరాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులునేతల కొండలు,మండల నాయకులు,వివిధ గ్రామాల ముఖ్య నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డిండి యువత చేయూత

**డిండి, సెప్టెంబర్ 9,(ప్రభాతవార్త**



డిండి యువత చేయూత అనే నినాదం తో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విధంగా సహకరించాలన్న దృఢ సంకల్పం తో ఈ 21మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడటం తెలిసిందే. అందులో భాగంగా ఆరేకంటి నరసింహ మరణించటంతో ఆ కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో పున్న దినేష్,బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం,నూకం వెంకటేష్,పున్న లక్ష్మణ్,అబ్దుల్ ఖయ్యుమ్, కొంపల్లి వేణు గోపాల్, కొట్ర మధు, దుబ్బ రవి,గుర్రం శేఖర్,ఆప మల్లేష్, మునగపాటి శ్రీను,చింతపల్లి నరేష్, బికుమాండ్ల రంగయ్య,నూకం అంజనేయులు,బొల్లే శైలెష్, పులిగిల్ల శ్రీపతి రావు,రమేష్ గోల్డ్ ,సింగజోగి శివ శంకర్(కరెంట్), మాడిసెట్టి సత్యం పాల్గొన్నారు.

# హైస్కూల్‌లో ఘనంగా కాళోజి జయంతి

**కట్టంగూర్, సెప్టెంబర్ 9,(ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రజా కవి కాళోజీ జయంతి పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిహెచ్ఎం అంబటి అంజయ్య కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కాళోజీ సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కొంక ఆంథోని, ఎం.ఏ.గఫూర్, చిన్ని శ్రీనివాస్, పంతంగి విఠల్, శ్రీనివాస్‌రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతునికి కుటుంబానికి ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

**కట్టంగూర్, సెప్టెంబర్ 9,(ప్రభాతవార్త**



మండలంలోని కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామానికి చెందిన గండమల్ల మధు రోడ్డు ప్రమాదంలో మరణించగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వీరేశం మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ సర్పంచి బెజవాడ సరోజన సైదులు, ఉపసర్పంచి ముత్యాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు సర్వం అర్పించిన వైతాళికుడు కాళోజి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త**



పుట్టుక చావు కాకుండా బతుకంతా తెలంగాణకు ఇచ్చిన మహనీయుడు, వైతాళికుడు , తెలంగాణ ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.సుధాకర్ అన్నారు.సోమవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లుతో కలిసి కాళోజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ రెండవ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ పొందిన కాళోజీ జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందని, ఆయన అడుగు జాడలోల తెలంగాణ అభివృద్ధికి ప్రజలు పాటుపడాలని కోరారు.ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు వారు అభివర్ణించారు.కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్స్, పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైదులును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**డిండి, సెప్టెంబర్ 9,ప్రభాతవార్త**



డిండి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గిరమోని సైదులు ఇటీవల వెన్నెముక శస్త్ర చికిత్స చేసుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకొని సైదులుని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పరామర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. కుటుంబ సభ్యులకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు, డిండి పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్,నాయకులు బలముల తిరుపతయ్య,ఎం డి రషీద్,పీర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ నగర్‌లో ఘనంగా వినాయక పూజలు

**చండూరు,9సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



చండూరు పట్టణంలోగల భగత్‌సింగ్ నగర్‌లో వినాయక నవరాత్రి ఉత్సవంలో భాగంగా సోమవారం గంట శ్రీను విజయ దంపతులు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని ప్రజలంతా సుఖశాంతులతో ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారి బావండ్ల కొండయ్య,ఏకాలపు రామచంద్రం, గంట శివశంకర్, భార్గవి,దివ్యశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

**డిండి, సెప్టెంబర్ 9,(ప్రభాతవార్త**

డిండి మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ స్కూల్‌లో యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనక బడ్డ విద్యారిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు బుక్ లు పెన్ లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తహసీల్దార్ ఆంజనేయులు, స్థానిక ఎస్.ఐ రాజు, ఎంపిడిఓ డానియెల్ విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలపై మార్గదర్శనం చేశారు. యూత్ ఫర్ సేవ ఆధ్వర్యంలో డిండిలో గల పలు స్కూల్ లలో సుమారు 20 మంది విద్యార్థులకు ప్రతి నెల ఒక వెయ్యి రూపాయల చొప్పున 4 సంవత్సరాలు స్కాలర్ షిప్ వస్తుందని యూత్ ఫర్ సేవా నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పది మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు కిట్ లు అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఓ. గి. కృష్ణ. మాజీ ఎంపిటిసి సభ్యురాలు ఓ గి రాధిక కృష్ణ. కదారి శ్రీశైలం. ఆంజనేయులు. మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి. అధ్యాపకులు నాగరాజు. జయంతి.అనిత. రవి.తదితరులు పాల్గొన్నారు.



# పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలి

**చిట్యాల, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:**
పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సిఐటియు, అఖిలపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. చిట్యాల మున్సిపాలిటీలో చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన యూనియన్ నాయకులు, అఖిల పక్ష నాయకులు సమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కొంతమందికి మాత్రమే వేతనాలు పెంచడం సరికాదని కార్మికులందరికి వేతనాలు పెంచాలని కోరారు. ప్రభుత్వ జీవో 60 ప్రకారంగా మున్సిపల్ కౌన్సిలర్‌సమావేశం ఏర్పాటు చేసి అందరికీ వేతనాలు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాని కోరారు. మున్సిపల్ కమీషనర్ వీరేంద్ర మాట్లాడుతూ కొత్తగా కొంతమంది కార్మికులకు పెంచిన వేతనాన్ని ఈనెల నుంచి నిలిపి, మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో వేతనాల సవరణ మీద తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల చివరి వరకు కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి వేతనాలపై తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో పలువురు నాయకులు, కార్మికులు ఆందోళన విరమించారు. అనంతరం చైర్మన్ చిన్న వెంకట్‌రెడ్డికి, కమీషన్ వీరేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు



నూనె వెంకటస్వామి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య, నారబోయిన శ్రీనివాసులు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, మాజీ సర్పంచి గుండెబోయిన సైదులు, కనకదుర్గ గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు, బిజెపి నాయకులు చికిలమెట్ల అశోక్, కూరెళ్ళ శ్రీను, సిపిఐ నాయకులు ఎస్‌కె. షరీఫ్, టిడిపి నాయకులు అరూరి సత్తయ్య, వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీకి రావలసిన ఆదాయాన్ని చెల్లించాలి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త**



గ్రామపంచాయితీ అభివృద్ధికి తోడ్పడే వివిధ రకాల ఆదాయాలను పంచాయితీలకు చెల్లించి గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి బి.సుధాకర్, మండల తహాశిల్దార్ వెంకటేశ ్వర్లులు అన్నారు.సోమవారం యల్లారెడ్డిగూడెం గ్రామంలోని చెర్వుగట్టు ఆర్చివద్ద కొబ్బరికాయలు అమ్ముకొను హక్కుకోసం నిర్వహించిన టెండర్‌లో పాటపాడుకున్న చిక్కుళ్ళ శ్రీనివాస్ నిర్ణీత సమయంలో డబ్బు చెల్లించకపోవడంతో రెండవ పాటదారునికి కొబ్బరి కాయలు అమ్ముకొను హక్కును ఇవ్వడానికి నిర్ణయించగా తత్సంబంధిత సంతకాలను పూర్తి చేయడానికి వారు గ్రామపంచాయితీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రెండవ పాటదారుడైన కల్లూరి శ్రీను తండ్రి కాశయ్య రూ.60 లక్షల 50 వేలకు పాటపాడగా 80శాతం డబ్బులు అనగా రూ.43,40,000/-లను గ్రామపంచాయితీకి నగదు రూపకంగా జమ చేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మరియు తహాశిల్దార్లు మాట్లాడుతూ గతంలో కూడా కొబ్బరికాయల హక్కులను దక్కించుకున్న టెండరుదారులు గ్రామపంచాయితీకి బకాయి పడిన డబ్బులను చెల్లించే విధంగా అధికారులతో కలిసి చర్యలు చేపట్టనున్నామని తెలిపారు.ఈ విషయంలో ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని వారు తెలిపారు.అదే విధంగా కల్లూరి శ్రీను 80 శాతం నగదును చెల్లించడంతో పాటు 20 శాతానికి తన ఆస్తులను మార్ట్‌గేజ్ చేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.కార్యక్రమంలో గ్రామపంచాయితీ అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## భాషాభివృద్ధికి కాళోజి సేవలు మరువలేనివి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:**



తెలుగు భాషాభివృద్ధికి కాళోజి నారాయణరావు చేసిన సేవలు మరువలేనివని హెచ్‌ఎం బాణాల శ్రీనయచారి అన్నారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. నిజాం పోరాటంలో కవిత్వం ద్వారా ప్రజలను మేల్కొల్పిన విధానాన్ని, స్వరాష్ట్ర ఏర్పాటులో ప్రజలను జాగృతి చేయడంలో కాళోజి పాత్రను విద్యార్థులకు వివరించారు. కాళోజి రచనలను మననం చేసుకొని ఆయన ఆశయ సాధనకు పునరం కితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దంతూరి సైదులు, గంపల రవీందర్‌రెడ్డి, చొల్లేటి నరసింహచారి, పెరిక కవిత, నజిరున్నిసా, జ్యోతి, విజయ, మహేందర్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:**



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శి ఎం. కృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కాళోజి తెలుగు భాషకు, యాసకు వన్నె తెచ్చారని కొనియడారు. తన రచనలతో సమాజాన్ని జాగృతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నమ్మల విజయ్‌కుమార్‌గౌడ్, బండ అంజయ్య, దోర్నాల రామచంద్రయ్య, కామాటి లింగయ్య, బొడిగె బాలరాజు, గోపగోని నర్సింహ, బండ లింగస్వామి, బొడిగె లక్ష్మయ్య గౌడ్, పాపని వాసుదేవ్, కంకల వీరస్వామి, చెరుకు రవికాంత్,బొడిగె శివశంకర్, రెడపాక యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** రాజకీయ సాంఘీక చైతన్యాల సమాహారం, ప్రజాకవి, ప్రజల మనిషి తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి అని నార్కట్‌పల్లి మండల తహాశిల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం పద్మవిభూషణ్ కాళోజి నారాయణ రావు జయంతి వేడుకలను మండల తహాశిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సాహిత్య రంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహించడం మనకు ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు.కాళోజి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు.కార్యక్రమంలో మండల అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






## ఘనంగా కాళోజి జయంతి

**చిట్యాల, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:**



మహాకవి కాళోజి నారాయణ జయంతిని చిట్యాలలో ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి కాళోజి నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి ఆశయాలని యువత ముందుకు తీసుకెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వీరేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ లింగస్వామి, కౌన్సిలర్లు రెముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిట్ట బొందయ్య, గంగాపురం గణేష్, రుద్రవరం యాదయ్య, గంటా శ్రీనివాస్‌రెడ్డి, జిట్ట చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**చిట్యాల, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:**



చిట్యాల మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కృష్ణరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, స్థానిక కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, జిట్ట చంద్రకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అమిత్‌రెడ్డి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ ౦9, ప్రభాతవార్త:** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని స్మార్ట్ కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని సోమవారం తెలంగాణ డెయిరీ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేవుడి పట్ల విశ్వాసం కలిగి ఉండాలని, ప్రజలందరికీ మహాగణపతి ఆశీస్సులు ఉండాలని, సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. అనంతరం యూత్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నరేష్‌గౌడ్, బోయ సాయికుమార్, సోమనబోయిన మహేష్,రాచమల్ల మనోజ్, స్మార్ట్ కింగ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వచ్చే దసరా లోపు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

నల్లగొండ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదిక చర్యలు

అట్టహాసంగా నల్లగొండ ప్రెస్‌క్లబ్ ప్రారంభోత్సవం

ప్రారంభించిన టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** నల్లగొండ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పాటైన నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయంను సోమవారం నల్లగొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన పులిమామిడి మహేందర్‌రెడ్డికి, ప్రధాన కార్యదర్శి గాదె రమేష్‌లతో పాటు ప్రెస్ క్లబ్ పాలక వర్గానికి, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టు, టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నుండి పూర్తి సహకారం జర్నలిస్టులకు ఉంటుందని అలాగే మీ సమస్యలు పరిష్కారం కోసం మేము ప్రత్యేక దృష్టితో పని చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధి లాగా పని చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలకంగా పనిచేసిన జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోరిక అందని ద్రాక్ష లాగే మిగిలిపోయిందని చెప్పారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఫలాలు తప్పకుండా అందుతాయని అన్నారు. దాదాపు ఒక ఏడాది లోనే అర్హులైన జర్నలిస్టులు అందరికి ఇళ్ల స్థలాలు, నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, జర్నలిస్టులకు వేదికగా ఉండే ప్రెస్ క్లబ్ నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన అన్నారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అర్హులైన జర్నలిస్టుల జాబితాను సిద్ధం చేయాలని ఆ జాబితా కూడా పూర్తి పారదర్శ కతతో చేయాలన్నారు. ప్రజలకు ప్రభుత్వా నికి వారధిగా జర్నలిస్టులు పని చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. నిజాన్ని నిర్భయంగా వెలకితీసే జర్నలిస్టులకు ఎప్పుడు తమ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి మంచి వేదికను ఏర్పాటు చేయడం శుభ సూచికమన్నారు. అలాగే జర్నలిస్టుల సమస్యలు కూడా మంత్రి దృష్టిలో ఉన్నాయని వాటిని కూడా పరిష్కారం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఏండ్ల తరబడి ఉన్న సమస్యలు తొందరలోనే పరిష్కారం అవుతాయని తెలిపారు. అనంతరం కోలాహలంగా కొనసాగిన ఈ సమావేశానికి హాజరైన జర్నలిస్టులందరిని గౌరవప్రదంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పులిమామిడి మహేందర్, ప్రధాన కార్యదర్శి గాదె రమేష్, ఐబిసి అధినేత ఏచూరి భాస్కర్, ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్‌చార్జి సాంబశివరెడ్డి, ఉపాధ్యక్షులు రవిశంకర్, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు వెంకటరెడ్డి సల్వాది జానయ్య, సివిఆర్ బ్యూరో ఇన్‌చార్జి వెంకటరెడ్డి, వార్త ఇన్‌చార్జి వీరస్వామి, నవ తెలంగాణ ఎడిషన్ ఇన్‌చార్జి మేకల వరుణమ్మ, ప్రెస్ క్లబ్ కోశాధికారి దండంపెల్లి రవికుమార్, క్రీడల కార్యదర్శి మధు, కంది బజరంగ్ ప్రసాద్, స్థానిక కౌన్సిలర్ గణేష్, మల్లికార్జున్, సలీం, బత్తుల శ్రీనివాస్, సైదాచారి, గుండాల యాదగిరి, లింగయ్య, సోమచంద్రశేఖర్, కోటి, ముచ్చర్ల శ్రీనివాస్, కారింగు వెంకన్న, రాంప్రసాద్, సాయి, ఖలీమ్, మధు, ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** ప్రత్యేక అధికారులు రానున్న రెండు నెలలు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిలిత సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో చిన్న చిన్న పనులు చేసేందుకు గాను పంచాయతీ కార్యదర్శులకు అడ్వాన్స్ తీసుకునే సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు మంగళవారం ఒక గ్రామాన్ని సందర్శించాలని గ్రామంలో పారిశుద్ధ్యం తాగునీరు, సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతీకి తప్పనిసరిగా గడ్డి కోసే యంత్రాన్ని కొనుగోలు చేయాలని పిచ్చి మొక్కలన్నిటిని తీసేయాలని చెత్తను సేగిరిగేషన్ షెడ్లలో వేయాలని చెప్పారు. ప్రజావాణిలో స్వీకరించిన అన్ని ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలని పాతవి 15 రోజుల్లో పరిష్కరించాలని చెప్పారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. మున్సిపాలిటీలలో సైతం మున్సిపల్ కమిషనర్లు పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులు రక్షిత తాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని జిల్లా అధికారులకు కొన్ని వార్డులను తనిఖీ చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్రను కోరారు. తాగునీరు లీకేజీ కాకుండా చూడాలని శానిటేషన్ విషయంలో రాజీ పడవద్దని ఆయన చెప్పారు. నియోజకవర్గాలలో పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధికై నియమించబడిన ప్రత్యేక అధికారులు మరోసారి




వారికి కేటాయించిన పాఠశాలలు, ఆసుపత్రులు తిరిగి నివేదిక ఇవ్వాలని అన్నారు. మొదటి విడత పాఠశాలలో చేపట్టిన పనులను బుధవారం నాటికి పూర్తి చేయాలని రెండో విడతలో భాగంగా కిచెన్ షెడ్లు కంప్యూటర్ ల్యాబ్‌లు మరమ్మత్తులపై దృష్టి సారించాలన్నారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో తప్పనిసరిగా పారిశుద్ధ్యంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం పురోగతిలోకి రావాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎల్ఆర్ఎస్ తదితర అంశాలపై సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కల్కెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఎఫ్ఓ రాజశేఖర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజలక్ష్మి, డిఆర్డిఓ శేఖర్‌రెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలి

ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**దేవరకొండ, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలో ఆర్అండ్‌బి పంచాయతీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రణాళి కలు రూపొందిస్తే అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ప్రతి మారుమూల గ్రామానికి సైతం మెరుగైన బిటి రోడ్డు సౌకర్యం కల్పించి సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చేందుకు ప్రణాళికలు, వివిధ సమస్యలపై చర్చించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి ద్వారా ప్రజల జీవన విధానంలో మార్పులు వస్తాయన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు రామచంద్ర రెడ్డి, లింగారెడ్డి, జీవన్ సింగ్, భాస్కర్, సత్యానందం, తదితరులు పాల్గొన్నారు.






# ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

-మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి



**నల్లగొండ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణేషుడిని ప్రార్ధించినట్లు మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్‌రెడ్డి తెలిపారు. సోమవారం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో పట్టణంలోని 47వ వార్డు బోయవాడలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాని న్న సందరి ్శంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగం రామ్మోహన్, సింగం లక్ష్మి, మాలే శరణ్యారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కౌన్సిలర్ మరగోని గణేష్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు రజింత్, నాయకులు కందుల లక్ష్మయ్య, వనపర్తి నాగేశ్వర్‌రావు, జి.జంగయ్య, సతీష్, పూజల రాజు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

<u>నల్లగొండ, సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త:</u>



గతంలో 59జీవో అడ్డుపెట్టుకుని తప్పుడు నివాస పత్రాలు, నకిలీ బిల్లులు పెట్టి కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ టీయుడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, కా ంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డిలకు వినతి పత్రం యూనియన్ అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అందజేశారు. ఈ సమావేశంలో వివిధ పత్రికల జర్నలిస్టులు దోసపాటి సత్యనారయణ, కిరణ్ రెడ్డి, అశోక్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రాము, మాధురి, యాదగిరి, పంచలింగం, గోలి విజయ్ కుమార్, మల్లేష్ యాదవ్, జుబేర్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయంలో అర్చక పరిచారిక గా సేవ చేసుకుంటా

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన నిరుపేద పేరోహితులు గిన్నెల శివప్రసాద్ తండ్రి భిక్షమాచారి తనకు జీవనోపాధి లేక పేదరికంతో మగ్గిపోతున్నానని, తనకు ఏదైనా ఉపాధి కల్పించి తన కుటుంబాన్ని అదుకోవాలని కోరుతూ ఆయన మండల ఎండోమెంట్‌కు, ముఖ్యమంత్రి కార్యాలయానికి, కలెక్టర్ గారికి, ఎండోమెంట్ ఏసీ మరియు సంబంధిత అధికారులకు లేఖలు వ్రాసి తమపై దయతలిచి జిల్లాలో ఉన్న ఎండోమెంట్ దేవాలయాలలో ఎక్కడైనా అందుబాటులో ఉంటే ఏదైనా చిన్న పరిచారిక గాని, స్వామి వారి సేవ చేసుకోడానికి , బ్రతకడానికి ఉపాధి కల్పించాలని వేడుకుంటూ లేఖలు వ్రాసారు

# సైబర్ నేరగాళ్ల మోసాలకు గురికావద్దు

## ఎస్ఐ రవీందర్



*నేరేడుచర్ల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

సైబర్ నేరగాళ్ల మోసాలకు గురికావద్దని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అన్నారు. ఆయన సోమవారం నేరేడుచర్లలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో షీ టీమ్ , సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులపై పోలీస్ కళాబృందంతో విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ షీటీమ్ , సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలపై పటిష్టంగా పని చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, పాఠశాలలో , కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతీ యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని కోరారు. ఇతరులు ఆశచూపితే ఆకర్షితులు కావద్దని, మెసేజ్‌లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. కళాశాలల్లో, హాస్టళ్లలో మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నెం.8712686056కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటిఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దన్నారు. గంజాయి, మత్తు మందులకు సంబంధించి సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం పోలీస్ కళాబృందంచే చక్కటి సాంస్కృతిక పాటలతో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి ఇంగ్లీ ష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ సీతారాంరెడ్డి, ఏఎస్ఐ సైదులు, పోలీస్ సిబ్బంది కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, కృష్ణ, నాగార్జున, చారి, విద్యార్థి నీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైడ్రా హైదరాబాదులో నేనా గ్రామాలలో కూడానా

*తిరుమలగిరి 09 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని మామిడాల వెలిశాల గ్రామాలలో చెరువులోనే ఇండ్లు నిర్మాణం చేసుకొని ప్రజలు నివసిస్తున్నారు. ఈ గ్రామాలలో కొంతమంది పెద్ద మనుషులు చెరువులో ప్లాట్లుగా ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క ప్లాటుకు 2 లక్షల నుండి 5 లక్షల వరకు విక్రయిస్తున్నారని ఆ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మామిడాల ఎక్స్ రోడ్ సమీపాన చెరువులో రోడ్డుకు ఇరువైపులా పర్మినెంట్‌గా ఇల్లు నిర్మించుకొని ప్రజలు నివసిస్తున్నారు. వాటికి ఆనుకొని ఉన్న కొన్ని ప్లాట్లను ఆ ఊరి పెద్ద మనుషులు వేరే వాళ్లకు విక్రయిస్తున్నారని ఆ గ్రామాలలో చర్చిస్తున్నారని అక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో లోతట్టు ప్రాంతంలో ఇండ్లు నిర్మాణం చేయవద్దని తహసీల్దార్ ఇల్లు నిర్మించుకున్న వారికి నోటీసులు ఇచ్చినప్పటికి వాటిని ఏ మాత్రం బేకార్ చేయకుండా ఆ ప్రాంతంలోనే ఇండ్లు నిర్మించుకున్నారు. ఇదే కాకుండా వెలిశాలలో చెరువులోనే పెద్ద పెద్ద ఇల్లు నిర్మించి వాటిలోనే నివసిస్తున్నారు. గతంలో ఇరిగేషన్ అధికారులకు చెప్పిన వారు కూడా మామూళ్లు తీసుకోని చూసి చూడనట్లుగా వదిలేశారని ఇక్కడ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. హైడ్రా హైదరాబాదులో పనిచేస్తూ పెద్దపెద్ద ఇంటి నిర్మాణాలను తొలగిస్తున్నారు కదా ఈ హైడ్రా జిల్లాల వారీగా మండలాల్లో కూడా నిర్వహించి ఇలాంటి అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఇక్కడి మండల ప్రజలు కోరుతున్నారు.

# భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి

## సిఐ శ్రీనివాస్

*నూతనకల్,9సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



శాంతి సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని సోదరభావంతో అందరూ కలిసిమెలసి ఉత్సవాలను జరుపుకోవాలని తుంగతుర్తి సిఐ శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో పోలీస్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహణ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన పోలీస్ భద్రత ఉంటుందని ,ఉత్సవాలు భక్తిభావంతో జరుపుకోవాలని మండపాల వద్ద కమిటీ సభ్యులు అందుబాటులో ఉండి ఎలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు.ఏవైనా సంఘటనలు జరిగితే అనుమతి అర్జీదారులు,ఉత్సవ కమిటీ సభ్యులే బాధ్యత వహించాలన్నారు. డిజెలకు,బాణాసంచా కాల్చడానికి ఎలాంటి అనుమతి లేదని ,తప్పకుండా ఈ నిబంధనలు పాటించాలని సూచించారు.సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారమే ఉత్సవాలను నిర్వహించుకోవాలన్నారు. ప్రతి రోజు రాత్రి 10 గంటలవరకే మండపాల వద్ద పూజ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని,అలాగే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కార్యక్రమం నిర్వహించుకోవాలని అన్నారు.మత సామరస్యాన్ని రెచ్చగొట్టేవిధంగా ఎవరూ ప్రవర్తించవద్దని,శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.నిమజ్జనరోజు ఉదయం వేళల్లో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ మహేంద్రనాథ్, ఏఎస్ఐ వెంకటరెడ్డి,,వల్లయ్య ,రవి,సుధాకర్,తుంగతుర్తి మార్కెట్‌కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, బొద్దుపెల్లి అంజయనయ,ఆర్ఐ ప్రసాద్,ఎంపివో శశికళ,ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన సంఘాల నాయకులు ,పోలీస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వరద బాధితులకు రూ.30 వేల ఆర్థిక సహాయం

*నేరేడుచర్ల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



ఇటీవల కురిసిన భారీ వర్షంతో ముంపు ప్రాంతానికి గురైన ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రకాష్‌నగర్‌లో నివసిస్తున్న వారిని ఆదుకోవడం కోసం నేరేడుచర్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త యారవ సురేష్ ఆధ్వర్యంలో సేకరించిన రూ.30 వేల నగదును సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు తుమ్మల యుగేందర్‌కు ఖమ్మంలోని మంత్రి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడానికి స్పందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరబోయిన వీరయ్య, దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఈగల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# థర్మల్‌ప్లాంట్‌లో భద్రతా చర్యలు పటిష్టం చేయాలి

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో భద్రతా చర్యలు పటిష్టం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) ఆదేశించారు.ఈ మేరకు సోమవారం పోలీసులు సంస్థ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. పవర్‌ప్లాంట్‌లో వరుస దొంగతనాలు జరగడం శోచనీయమన్నారు. దొంగతనం ఘటనలో బాధ్యులను గుర్తించి కఠినమైన చర్యలు తీసుకుమంటామన్నారు. అలాగే మరోసారి ఇలాంటి సంఘటనలుజరుగకుండా భద్రతా చర్యలు బలంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఖజానా అంటే ప్రజలదని ప్రజల ధనాన్ని దోచుకోకుండాచూడాల్సిన బాధ్యత అధికారులదన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరిగితే ప్రతి ఒక్కరిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, డిఎస్‌పి ఇ.రవీందర్, సిఐ వీరబాబు, ఎస్ఐ ఇరుగు రవి, పవర్‌ప్లాంట్ అధికారులు తదిరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ పద్మావతికి ఎస్టిమేషన్ కమిటి చైర్మన్ పదవి పట్ల హర్షం

## - సన్మానించి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీమణి, కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డికి ఎస్టిమేషన్ కమిటి చైర్ పర్సన్‌గా శాసనసభ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మాజీ డిసిసి ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీ, మాజీ డిసిసి కార్యదర్శి అయిల వెంకన్నగౌడ్, నాయకులు రజాక్ బాబాలు ఈ సందర్భంగా పద్మావతిరెడ్డిని కోదాడలో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి ప్రత్యేక అభినం దనలు తెలిపారు. పద్మావతిరెడ్డి నియామకానికి సహకరించిన సిఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ మంత్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞ తలు తెలిపారు. భవిష్యత్‌లో పద్మా వతిరెడ్డి మరిన్ని ఉన్నతమైన పదవులు అలంకరిస్తారని ఆశాభావాన్ని నాయకులు వ్యక్తపరిచారు.



# గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ వీరబాబు

*పెద్దవూర, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:*

మండలంలోని చలకుర్తిఎక్స్ రోడ్డు తుమ్మచెట్టు షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణేష్ నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమం ఎస్ఐ వీరబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల హనుమంత్ రెడ్డి, బాసునాయక్, ముదిరెడ్డి బ్రహ్మారెడ్డి, రమేష్, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు.. వాడవాడలో భక్తి పరవశ్యం

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

వినాయక చవితి సందర్భంగా మండలంలోని ఊరురావాడవాల్లో అందమైన మండపాలలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. గణేష్, మండపాల వద్ద ఏర్పాటు చేసిన భక్తిపాటలు పూజారులమంత్రోచ్చరణతోఊరువాడలుమారు మోగుతుండగా, వినాయక మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించడంతో రాత్రివేళదేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి.వినాయక మండలపాల వద్ద గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, భక్తులు ప్రత్యేక పూజలు భజనలు చేస్తూ భక్తి పాటలు వింటూ పరవశంతోమాడ్గులపల్లి మండలం తోపుచర్లలో ట్యాంక్‌బజార్ గణేష్ ఉత్సవ కమిటి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సోమవారం కమిటి సభ్యుడు బొమ్మపాలెం ఎల్లయ్యశిరీష దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రదాత కేసాని లక్ష్మయ్య-జయమ్మ, కమిటి సభ్యులు కట్టా శ్రీనివాస్‌రెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, గడ్డం శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎరెడ్ల జానకిరెడ్డి,



అంజిరెడ్డి, సతీష్‌రెడ్డి,కసిరెడ్డి బిక్షంరెడ్డి, సప్పిడి నాగిరెడ్డి, మారేపల్లి నాగయ్య, సోమయ్య, బొడ్డు లింగయ్య, రవీందర్‌రెడ్డి, బట్టు సత్యనారాయణరెడ్డి, రవి, నవీన్,రమేష్, సైదులు, జానయ్య, సతీష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోల్తాపడిన పాల ట్యాంకర్..పాల కోసం ఎగబడిన జనం

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



సమాజంలో రాను రాను మానవతా విలువలు మృగ్యమై పోతున్నాయి. ప్రమాదం జరిగ ఒకరు లబోదిబోమంటుంటే..ప్రమాదంలోఫ్రీగా లభించే వస్తువుల కోసం పోటా పోటీగా ఎగబడిన సంఘటన మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడ్ బైపాస్ వద్ద చోటు చేసుకుంది. మిర్యాలగూడ నుండి నకిరేకల్‌కు వెళ్తున్న మినీ పాల ట్యాంకర్ ప్రమాదవశాత్తు బోల్తాపడడంతో పాలను పట్టుకునేందుకు స్థానికులు బకెట్లు, బాటిళ్లతో పోటాపోటీగా ఎగబడ్డ సంఘటన చోటు చేసుకుంది.

## గణపతి నవరాత్రుల్లో అన్నదానం

*నేరేడుచర్ల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మూడవరోజు సోమ ఎ ారం నేరేడుచర్లలోని పద్మావతినగర్‌లోని శ్రీసాయి అపార్ట్ మెంట్‌లో అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంత మహిళలు, భక్తులు అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, అపార్ట్‌మెంట్ సభ్యులు రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, కుంకు చిన్నయ్య, తాటికొండ శ్రీరామ్‌రెడ్డి, తాటికొండ సత్యనారాయణరెడ్డి, సైదిరెడ్డి, వెంకటరెడ్డి, తేరాల వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రభుత్వ ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలి

*మేళ్లచెరువు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం జరిగిన మండల స్థాయి సిపిఎం సమావేశంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ మండలంలోని అ న్ని గ్రామాలలో ప్రజలంతా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్‌గున య, పలు రకాల వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. త క్షణమే అన్ని గ్రామాలలో ప్రభుత్వ ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి, ఉచిత మందులను అందజేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతూ ప్రాథమిక ఆ రోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. వెంకటేశ్వర్లు, సైదులు, ఖాసిం, మదార్, సైదా, దస్తగిరి, జానయ్య, శ్రీని వాస్, పరశురాం, చందర్‌రావుతో పాటు పలువురు జ్వర బాధితులు పాల్గొన్నారు.

## కాళోజీలా అన్యాయన్ని ప్రశ్నించాలి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



అన్యాయం ఎక్కడుంటే అక్కడ తానై ప్రజల పక్షాన నిలిచి ప్రజలను చైతన్యవంతం చేశారని ప్రధానోపాధ్యాయురాలు శిరీష, ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్‌లు అన్నారు. తెలంగాణ భాషా దినోత్సవం కాళోజి నారాయణరావు 110వ జయంతి కార్యక్రమాన్నిమిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, జలరాం, రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగామిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకాలవాడీలో తెలుగుశాఖ అధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ భాషా దినోత్సవాన్నికాళోజి 110వ జయంతిని బకాల్‌వాడీ గ్రంథాలయంలో సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు మక్లానాయక్, శేఖర్‌రెడ్డి, జయరాజు, నీలియ, దాశివ,దేవి,లు ఘనంగా కాళోజికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్‌సేన అవిర్భావం దినోత్సవం

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

గిరిజనుల సమస్యల సాధనే సేవాలాల్‌సేన ప్రధాన లక్ష్యమని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధనావత్ ప్రకాష్‌నాయక్ అన్నారు.సోమవారం పట్టణంలో సేవాలాల్‌సేన పదవ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రకాష్‌నాయక్ మాట్లాడుతూ500 జనాభా కలిగిన ప్రతి తండాను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గత ప్రభుత్వం ప్రకటించడం, గిరిజన రిజర్వేషన్‌ను 10శాతం పెంచేందుకు సేవాలాల్‌సేన సాధించిన విజయమన్నారు. రాష్ట్రంలో గిరిజనులు, గిరిజన మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని, వాటినిప్రభుత్వం అరికట్టాలని, ప్రత్యేక చట్టం తీసుకొచ్చి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్‌సేన రాష్ట్ర కమిటి సభ్యులు దీరావత్ మోహన్‌నాయక్, దీరావత్ ఠాగూర్‌నాయక్,జిల్లా నాయకులు సచిన్‌నాయక్, నాగునాయక్, శ్రీనునాయక్, వెంకటేష్‌నాయక్, నరేష్, రాజేందర్, దినేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*వేములపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన వల్లమల్ల సైదులు(50) గత కొంత కాలంగా ఆనారోగ్యానికి గురై సోమవారంమృతి చెందగా విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి మృతదేహనికి పూలమాల వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సంతాపాని వ్యక్తం చేశారు.. అనంతరం సైదులు మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారిని ఓదార్చి దహనసంస్కరాల ఖర్చుల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి సైదలు, వల్లమల్ల బాలయ్య,కానుగు రాములు, బి.సైదులు, శేఖర్,పరమేష్,సైదులు, యల్లయ్య, జానయ్య,దాసు, నాగరాజు తదితరలు పాల్గొన్నారు.

## అనుమతుల్లేని సంగం పాలశీతలీకరణ పనులను నిలిపివేయాలి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ సమీపంలో నూతనంగా సంగం పాలశీతలీకరణ పేరుతో ఏర్పాటు చేస్తున్న పాలకేంద్రానికి ఎలాంటి అనుమతులు లేవని, ప్రజారోగ్యం దృష్ట్యా కాలుష్యానికి కారణమైన పాలకేంద్రం పనులను నిలిపివేయాలనిగ్రామస్తులు సోమవారం జిల్లా పాలన అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పి.శ్రీనివాస్‌రావు, డి.సత్తిరాజు, ఎం.కృష్ణతదితరులు మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఏర్పాటు చేస్తే శ్రీవెంకటేశ్వర పాలశీతలీకరణ కేంద్రాన్ని రుణ సంస్థల నుండి వేలం ద్వారా పొందిన సదరు సంగం డైరీ నిర్వాహకులు డైరీ ఏర్పాటు వల్ల కలిగే అనర్థాలను పట్టించుకోకుండా ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండాసమీపంలోని అదర్శపాఠశాల, ఢిల్లీవరల్డ్‌పబ్లిక్‌స్కూల్ విద్యార్థులకు, డ్రీమ్‌సిటీ, పరిసర గ్రామాల ప్రజలకు డైరీ వల్ల విడుదలయ్యే రసాయనవ్యర్థాల, వాయుకాలుష్య, ఇబ్బందులు విస్మరించి ఇక్కడ డైరీని ఏర్పాటు చేయడం శోచనీయమన్నారు. కేవలం 500 మీటర్ల దూరంలోగల సమీపంలోని తుంగపాడ్ బంధం ద్వారా సాగునీరు ప్రవహిస్తున్నందున డైరీ విడుదల చేస్తే వ్యర్థాల వల్ల నీరు గాలి కలుషితమయ్యేప్రమాదం ఉందన్నారు. ఈ మేరకు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి, మిర్యాలగూడ సబ్‌కలెక్టర్, తహశీల్దార్‌లకు వినతిపత్రాన్ని అందజేశారు.

## సోమవరం అంగన్వాడి కేంద్రంలో పోషణ్ మహోత్సవం

*నేరేడుచర్ల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం సోమవరం అంగన్వాడి -3 కేంద్రంలో సోమవారం పోషణ్ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు కిశోర బాలికలకు ప్రతినిత్యం పోషకాలతో కూడిన ఆహారాన్ని చిరు ధాన్యాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంధ్య, ఆ యా రత్న, గర్భిణీలు, బాలింతలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా కవి కాళోజికి ఘన నివాళి



త్రిపురారం,9సెప్టెంబర్,ప్రభాతవార్త: తెలంగాణ మాండలీకానికి నిలువెత్తు నిదర్శనం,ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాష దినోత్సవం సందర్భంగా జయంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపిడివో కున్‌రెడ్డి విజయకుమారి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంతోపాటు తెలంగాణ సాధనలో కాళోజి ప్రదర్శించిన ఉద్యమ స్ఫూర్తి అనిర్వచనీయమన్నారు.నిజాం పాలకులకు,నిరంకుశత్వానికి వ్యతిరేకంగా రాజకీయ సామాజిక చైతన్య సమాహారంతో తెలంగాణ ఉద్యమధ్వని వినిపించిన మహామనిషి ,కవి,స్ఫూర్తిదాత కాళోజి అన్నారు.ఆయన చూపిన మార్గంలో పయనించడమే ఆయనకు ఘనమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపివో ఎన్.సుధీర్‌కుమార్, ఎపివో శ్యామల, పంచాయతీరాజ్ ఏఈ గార్లపాటి వెంకట్‌రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్,సిహెచ్ఓ మాతంగి వెంకటయ్య,అంగన్వాడీ సూపర్వైజర్లు విజయలక్ష్మి, మల్లీశ్వరి,కార్యాలయ ,ఉపాధిహామీ సిబ్బంది మచ్చ నవ్య,కలకొండ శివ,మంజుల,తదితరులు ఉన్నారు.

# కాళోజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



నూతనకల్,9సెప్టెంబర్,ప్రభాతవార్త: నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాకవి కాళోజి 110వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జ్ నకిరేకంటి చిరంజీవి,సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు జూలూరు మమతలు హాజరై మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు కాళోజి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఒక్క సిరా చుక్క లక్ష మెదడుల కలయిక అన్న కాళోజి సమాజ గొడవను తన గొడవగా భావించి నా గొడవను రచించి,నాడు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతంచేసి నైజం సర్కారును ఎదిరించి ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి చేసిన మహోన్నతమైన నాయకుడని కొనియాడారు.కాళోజీని ఆదర్శంగా తీసుకొని నిరుద్యోగ కళాకారులు కాంగ్రెస్ ప్రభుత్వంలో సంస్కృతిక సారథి ఉద్యోగాలు కల్పించేంతవరకు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు ఆకారపు ఉపేందర్,పాముల కృష్ణయ్య,సారగుండ్ల శ్రీను, ఇరుగు వెంకన్న, సూరారపు మహేష్,పాల్వాయి అజయ్,పాల్వాయి ఉపేందర్,మొండికత్తి వరుశురాములు, రమణ, మహేష్, మానన, శ్రీవారి, యశ్వంత్, ప్రవీణ్,పాల్వాయి పరుశురాములు,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి

మోతె,9సెప్టెంబర్,ప్రభాతవార్త:



కాళోజి నారాయణరావు జయంతిని సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం,తహసీల్దార్ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కాళోజీ నారాయణరావు తెలంగాణ ఉద్యమలో కవితల ద్వారా తెలంగాణ ప్రజలను ఉత్తేజపరిచి నమం ...నుభావుడని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సం ...మిత్ర, ఎంపిడివో ఆంజనేయులు,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గణపతి స్వామివారి ఊరేగింపు మహోత్సవం

మేళ్లచెరువు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామపంచాయితీ పరిధిలోగల రెయిన్ సిమెంట్ ఇండస్ట్రీయస్ ప్రియానగర్ కాలనీలో గణపతిస్వామి వారి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా 3వ రోజు సోమవారం మేళతాళాలతో, భజన కోలాటములతో గణపతి స్వామివారి ఊరేగింపు కార్య క్రమాలు నిర్వహించి ముక్త్యాల కృష్ణానదిలోనిమజ్జన ఉత్సవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో స్వర్ణ యాజివెంకటనారాయణ, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, వర్రా రాజగోపాల్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## రోడ్ల మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యాదగిరిరావు

నూతనకల్,9సెప్టెంబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని చిల్పకుంట్ల-సంగెం రహదారి గుంతలమయంగా మారి బురదతో కొట్టుమిట్టాడుతుందని,గుంతలమయమైన రోడ్లకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు మాట్లాడుతూ ఈ రోడ్డు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో రాత్రివేళలో ద్విచక్రవాహనాలు,ఆటోలు,ఇతర వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయని అన్నారు.పాలకులు శిలాఫలకాలు వేసి చేతులు దులుపుకున్నారని,పని జరగలేదని విమర్శించారు.కొత్తగా వచ్చిన రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ప్రజల మౌలిక అవసరాలను తీర్చాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవ తీసుకొని రోడ్లమరమ్మత్తులు తక్షణమే చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పులుసు సత్యం,మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి,మండల నాయకులుబొజ్జ శ్రీను,గజ్జల శ్రీనివాస్‌రెడ్డి,కందాల కృష్ణారెడ్డి,సామ సురేందర్‌రెడ్డి, జటంగి మహేష్,బత్తుల తిరుమలేశు,తొట్ల మహేష్,బంగొర్ల మల్లయ్య,బాణాల మధుసూదన్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ఘనంగా కాళోజి జయంతి

పెన్‌పహాడ్,9సెప్టెంబర్,ప్రభాతవార్త:



ప్రజా కవి,పద్మవిభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో జంజనాల వెంకటేశ్వర్‌రావు అధ్యక్షత సోమవారం నిర్వహించారు.ముందుగా కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలిఘటించారు.అనంతరం ఎంపిడివో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమధ్వని ,ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు,ప్రజాకవి,పద్మవిభూషణ్ స్వర్గీయ కాళోజీ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ భాష దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమన్నారు.కాళోజీని స్మరిస్తూ తెలంగాణ భాష దినోత్సవం జరుపుకుంటున్న వేల తెలంగాణ భాష , యాసలోని మాధుర్యాన్ని ప్రజలందరూ తెలుసుకుంటూ గౌరవించాలని , ముందు తరాలు తెలంగాణ యాసను గుర్తుంచుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపివో సంజీవయ్య, మిషన్ భగీరథ సహాయ ఇంజనీర్ శ్రీనివాస్, కార్యాలయ సీనియర్ సహాయకులు ప్రసాద్,జూనియర్ సహాయకులు సంపత్, కంప్యూటర్ ఆపరేటర్లు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వీరయ్యలేని లోటు కుటుంబానికి తీరనిది

పెన్‌పహాడ్,9సెప్టెంబర్,ప్రభాతవార్త:



వీరయ్య మృతి కుటుంబానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు.మండల పరిధిలోని దూపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు చింతపమల్ల నవీన్ తాతయ్య చింతమల్ల వీరయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా,సోమవారం మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు వీరయ్య భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.నివాళులర్పించినవారిలో మండల ప్రధాన కార్యదర్శి ఆర్తి కేశయ్య,గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు, నాయకులు దొంగరి సోమేశ్వర్‌రావు,కీత రామకృష్ణ,గోపయ్య,ఉపేందర్,గుగ్గిళ్ల సాంసన్, మేకల మధు,మాతంగి ప్రవీణ్,తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

కొండమల్లేపల్లి, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:



స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తిని నింపిన తెలంగాణ సాంస్కృతిక సౌరభం, ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కాళోజీ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ భాసకు యాసకు కాళోజీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రుణమాఫీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేయాలి

### -చందుపట్ల సొసైటీ ముందు ధర్నా, వినతి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చందుపట్ల సొసైటీలో గత మూడు వీడుతలలో రైతులకు రుణమాఫీకి సంబంధించి పూర్తి వివరాలు తెలియజేయకుండా, ఇంత వరకు రుణమాఫీకి సంబంధించిన డబ్బులు తిరిగి చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని, అలాగే రుణమాఫీ కానీ రైతుల గురించి పట్టించుకోకుండా సొసైటీ వారు ఎస్బిఐ బ్యాంకు పేరు చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం సొసైటీ ముందు బీజేపీ మండల శభాక, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం రుణమాఫీ వివరాలు పూర్తిగా తెలియజేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చీర్కా సురేష్ రెడ్డి, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు పకిర్ రాజేందర్ రెడ్డి,



కాలభైరవ, మాణిక్యం రెడ్డి, మాటరి అనీల్, భాస్కర్, కృష్ణ, కర్ణకర్, సాయి, గోవర్ధన్, అశోక్, శివ, సొసైటీ రైతులు పాల్గొన్నారు.

## గుండాలలో కాళోజి జయంతి వేడుకలు

*గుండాల ప్రభాతవార్త:*



తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాకవి పద్మవిభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను గుండాల మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల మండల ప్రజా పరిషత్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో వేరువేరుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సామ్యూల్, ఎంపీడీవో దేవిక, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ఎండీ.షర్ఫుద్దీన్, ప్రభాకర్ రెడ్డి, దేవేందర్, ఆల్ట్రా మాజీ డైరెక్టర్ ఇమ్మడి దశరధ, అన్నెపర్తి యాదగిరి, ఎల్కటి ప్రశాంత్, దేనబోయిన ఐలయ్య, జిట్టా అంజయ్య, సోమయ్య, శ్రీను, ఉపుందర్, ఇమ్మానియేల్, దయాకర్ రెడ్డి, ఎండి నూర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు


*భువనగిరి ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రజాకవి, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యాదగిరీషుని సేవలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారిని భువనగిరి శాసనస భ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించ ుకుని, తమ మొక్కులు చెల్లించ ుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ కార్య నిర్వహ ణాధికారి భాస్కరరావు వారికి స్వామివారి ప్రసాదం అందజేశారు.

## వర్షంలో తడిసి ఒక్కసారిగా కూలిన ఇల్లు

### -తృటిలో తప్పిన ప్రాణ నష్టం

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తడిసి ఇల్లు వెనుక భాగం సోమవారం ఉదయం తెల్లవారుజామున ఒక్కసారిగా కూలిపోయింది. గ్రామానికి చెందిన ఒగ్గు శ్రీశైలం ఇల్లు ఆ ఇంట్లో ఆరుగురు కుటుంబ సభ్యులు ఉంటుంగా కూలిపోయిన సమయంలో ఇంట్లో ముందు భాగంలో నలుగురు కుటుంబ సభ్యులు నిద్రిస్తున్నారు. ఇద్దరు కుటుంబ సభ్యులు ఇంటి బయట ఉన్న సమయంలో ప్రమాదం జరిగింది. ముందు భాగంలో నిద్రిస్తున్న కుటుంబ సభ్యులకు ప్రాణాపాయం తప్పింది. సమాచారం తెలిసి వెంటనే యాదగిరిగుట్ట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ విజయనరసింహారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం అందేలా చూస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

## ఛత్రపతి శివాజీ థీమ్‌తో అమెరికాలో గణేష్ చతుర్ధి వేడుకలు

*రాజాపేట ప్రభాతవార్త:*

భూషణ్ సొంతక్కే అల్లుడు వరుణ్ రాజ్ పొద్దుటూరి నేతృత్వంలో ఛత్రపతి శివాజీ థీమ్‌తో అమెరికాలో 9వ సంవత్సరం గణేష్ చతుర్ధి వేడుకలు విజయవంతంగా నిర్వహించారు. అమెరికాలో తొమ్మిదేళ్లుగా ఈ సంప్రదాయాన్ని పాటిస్తున్న భూషణ్, అనేష జనవాహినికి హాజరైనందుకు ఎనలేని సంతోషాన్ని వ్యక్తం చేశారు. భూషణ్, వరుణ్ ఇద్దరూ ఈ సంతోషకరమైన సందర్భాన్ని 10వ సంవత్సరానికి కొత్త శిఖరాలకు తీసుకువెళ్లడానికి ఆసక్తిగా ఉన్నారు. ఉత్సవాల్లో ఇంకా ఎక్కువ మంది ప్రజలు చేరడంతో ఘనంగా జరుపుకోవాలని ప్లాన్ చేస్తున్నారు. అన్ని భారతీయ పండుగలలో ఆనందం, సానుకూలతను వ్యాప్తి చేయడం కొనసాగించామని, ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తారు, ప్రతి ఒక్కరి కోరికలు నెరవేరాలని కోరుకుంటారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

## మావో ఆలోచన విధానం ప్రపంచ దేశాలకు దిక్సూచి

### -సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బిక్షపతి

*ఆలేరు ప్రభాతవార్త:*



మార్క్సిజం, మావో ఆలోచన విధానం ప్రపంచ దేశాలకు మార్గదర్శకమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు. ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు మావో 48వ వర్ధంతి సభ పురస్కరించుకొని సోమవారం పట్టణ కేంద్రంలో న్యూ డెమోక్రసీ కార్యాలయంలో డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ.. దోపిడీ, అనిచివేతలకు గురవుతున్న పేద ప్రజలకు అండగా ఉంటూ భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా కామ్రేడ్ మావో నిర్మించిన పోరాటం అజరామమని అన్నారు. శ్రమ విలువ శ్రమకు తగ్గ వేతనం దక్కాలని మావో ఆలోచన వెలుగులో నేడు దేశంలో వ్యవసాయ విప్లవం వెలుగులో ప్రతిఘటన పోరాట స్ఫూర్తితో నూతన ప్రజాసామిక విప్లవ సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహాదేవ్, నాయకులు గడ్డం నాగరాజు, నేరేడు స్వామి, పంజాల మురళి, ఇక్కిరి బీరయ్య, బొమ్మకంటి శ్రీను, ఐల యాకయ్య, గోధుమ కొమురయ్య, కల్లెపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం

### -ఐనాల చైతన్య, చైర్ పర్సన్

*ఆలేరు ప్రభాతవార్త:*

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం సోమవారం ఖరారైంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిం ది. చైర్ పర్సన్‌గా ఐనాల చైతన్య, వైస్ చైర్మన్‌గా పచ్చిమట్ల మదార్ గౌడ్ నియమితులయ్యారు. నవం బరులో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావ డంత ో అప్పటివరకున్న కమిట ీని 12.02.2023న ప్రభుత్వం రద్దు చేసింది. ప్రస్తుత కమిటీలో మొత్తం 18కి గాను ఒకరు చైర్మన్, మిగతా 17 మంది డైరెక్టర్లలో 11 మంది రైతులు, ఇద్దరు ఎక్స్-అఫిషియో సభ్యులు, ఇద్దరు వ్యాపారులు, ఒకరు పీఏసిఎస్ చైర్మన్, స్థానిక సర్పంచి సభ్యులుగా ఉన్నారు. చైర్ పర్సన్‌గా ఐనాల చైతన్య(తుర్కపల్లి), వైస్ చైర్మన్‌గా పచ్చిమట్ల మదార్డ(మోటకొండూర్) నియమితులయ్యారు. రైతుల నుంచి నియమితులైన డైరెక్టర్లలో తుర్కపల్లి మండలం నుంచి ధీరావత్ పట్టునాయక్, రాజాపేట మండం నుంచి సిలువేరు బాలరాజు, మాడోతు విఠల్నాయక్, యాదగిరిగుట్ట నుంచి పుచ్చుల జహంగీర్, ఎండి.నసీరుద్దీన్, శివరాత్రి ధానయ్య ఉన్నారు. ఆలేరు మండలానికి చెందిన ఎగ్గిడి యాదగిరి, చిలుకు కృష్ణయ్య, మోతె మైసయ్య ఉన్నారు. ఆలేరు పీఏసీఎస్ చైర్మన్ మొగుళగాని మల్లేశం, గుండ్లగూడెం ప్రత్యేకాధికారి, ట్రేడర్ల నుంచి ఇల్లందుల మల్లేశం, సముద్రాల సత్యం, జిల్లా మార్కెటింగ్ శాఖాధికారి, ఆలేరు ఎడిఏ డైరెక్టర్లుగా నియమితులయ్యారు. కాగా నూతన పాలకవర్గానికి ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందాలి

**- నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా చేసుకోవాలి**

**- ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్**

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

ప్రతి ఒక ్కరిలో భక్తి_భావం పెంపొందాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలో వినాయకచవితి పండుగ సందర్భంగా రాజీవ్ గాంధీ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం, హరిజన వాడ ఎస్సీ కమ్యూనిటి హాల్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మంటపాలలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మంటపాల వద్ద యువత ఎంతో నియమ నిష్టలతో పూజలు చేసి స్వామివారి అనుగ్రహం పొందాలన్నారు. నిమజ్జన సమయంలో నిర్వహించే ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వామివారి నిమజ్జన కార్యక్రమాన్ని చేసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి భక్తులు వెళ్లే మట్టపల్లి, పులిచింతలవంటి ఘాట్లలో కావలసిన ఏర్పాట్లను అధికారులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు బెల్లంకొండ గురవయ్య, చింతకాయల రాము, సలికంటి జానయ్య, రెడపంగు రాము,



ఎడవెల్లి వీరబాబు, వెంకటేశ్వర్లు, సాయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. 20వ వార్డులో అన్నదానం ..వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా పట్టణ పరిధిలోని 20వ వార్డులో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, 19వ వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజుల, హరిబాబు, డాక్టర్ అట్లూరి శ్వేత, డాక్టర్ సునీల్‌కుమార్, పండ్ల హుస్సేన్, మడిగెల మురళి, నాగరాణి, తురక వీరబాబు, అర్జున్, గురుమూర్తి, సతీష్, గొడుగు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలి

**సిఐ చరమందరాజు**

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని సిఐ చరమందరాజు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద సోమవారం సిఐ చరమందరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు గణేష్ మండపాల వద్ద, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు. అదేవిధంగా హుజూర్‌నగర్ పట్టణంలో జరిగే అతి పెద్ద పండుగ ముత్యాలమ్మ జాతరను ఈనెల 15, 16వ తేదీలలో జరుపుకుంటున్నందున పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను 5వ రోజునే పూర్తి స్థాయిలో నిమజ్జనం



చేయాలని వినాయక ఉత్సవ కమిటి సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముత్తయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, లారీ అసోసియేషన్ సభ్యులు రామిశెట్టి శ్రీనివాస్, సం జీవరెడ్డి, ఇంద్రారెడ్డి, శ్రీనివాసరాజు, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరులో సిపిఐ పోరాటాలు ఎనలేనివి

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

నిజాం పరిపాలనలో తెలంగాణ ప్రాంతంలో భూమి కోసం, భుక్తి కోసం పేదరిక నిర్మూలన కోసం సిపిఐ చేసిన పోరాటాలు ఎనలేనివని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సూర్యాపేట, హుజూర్‌నగర్ తాలుకాల ప్రాంతంలో ఉద్యమాలతో సాయుధ పోరుతో పేద, బడుగు వర్గాల హక్కుల కోసం భూస్వామ్య, జాగీర్దార్ వ్యవస్థలకు వ్యతిరేకంగా దున్నే వానికే భూమి ఉద్యమాలతో ఎంతో మంది అమరులయ్యారని అన్నారు. దేవులపల్లి వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి నర్సింహారెడ్డి, దొడ్డా నర్సయ్య తదితరులు తెలంగాణ సాయుధ పోరాట యోధులుగా అగ్రగామి కమ్యూనిస్ట్ నేతలుగా పని చేశారన్నారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో దొంతిరెడ్డి శంభిరెడ్డి, గోపయ్య, చింతలపూడి రాములు, దాసరి లింగన్న తదితరులు ఈ ప్రాంతంలో కమ్యూనిస్ట్ ఉద్యమానికి దివిటీలుగా పని చేశారన్నారు. ఈనెల 11 నుండి 13 వరకు సూర్యాపేటలో జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, ఎల్లావుల రమేష్, కొప్పోజు సూర్యనారాయణ, గుండా రమేష్, జక్కుల రమేష్, సోమగాని కృష్ణ, జడ వెంకన్న, చెనగాని సైదులు, వెంకటేశ్వర్లు, స్టాలిన్, ఉమ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాళోజీ జయంతి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*




పద్మవిభూషణ్, తెలంగాణ వైతాళికుడు, ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని, తెలంగాణ భాషా దినోత్సవాన్ని సోమవారం నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ తెలంగాణ భాషకు, యాసకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చినటువంటి మహోన్నత వ్యక్తి, కవి, గాయకుడు కాళోజి అని కొనియాడారు. పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అనేది కాళోజీ జీవితానికి సరిపోతుందని కొనియాడారు. నా గొడవ రచన ద్వారా ప్రజా సమస్యలను తన సమస్యలుగా బావించి సమాజాన్ని చైతన్యపరిచిన గొప్ప అభ్యుదయవాది కాళోజి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్‌ఖాన్, నరసింహారావు, మాధవి, నాగమణి, అర్జున్, వెంకటేశ్వర్లు, భానుమతి, బికోజి, రామమూర్తి, బాలు, శ్రీనివాసరెడ్డి, లాల్ సాహెబ్, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# ఇండ్లు కూలిన పేదలకు ఇందిరమ్మ గృహాలు కేటాయించాలి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను**

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



అకాల వర్షాల వల్ల నష్టపోయిన, ఇండ్లు కూలిన పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిఐటియు సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల దినసరి కూలీలకు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కూలీలకు, పేదలకు ఆర్థిక సహాయం ప్రకటించాలని కోరారు. వర్షం వల్ల దెబ్బతిన్న ప్రాంతాలు, గృహాలు మొదలైనవి సమగ్ర సర్వే చేసిప్రభుత్వం స్పష్టమైన ఆర్థిక సహాయం ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి శ్రీను, ఉప్పతల గోవిందు, చింతకాయల సీతయ్య, ఇంటి తిరపయ్య, పంగ కృష్ణ, రవి, చింతకాయల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 15, 16 తేదీలలో ముత్యాలమ్మ జాతర

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే గ్రామ దేవత ముత్యాలమ్మ పండుగను ఈనెల 15, 16 తేదీలలో నిర్వహించేందుకు ఉత్సవ కమిటి నిరా ్వహకులు సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా 15వ తేది ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఊరచెరువు వద ్ద ఉన్న పోంచర్ల ముత్యాలమ్మకు, రెండవరోజు 16వ తేది పోచమ్మ తల్లికి, 19వ తేది గురువారం కనకదుర్గమ్మ జాతరను నిర్వహిస్తారు. జాతరను తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. మహిళలు బోనాలతో గుడి చుట్టూ ప్రదక్షణలు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే జాతరను పురస్కరించుకొని రైతులు తమ ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, ఇ తర వాహనాలపై రంగు రంగుల ప్రభలను గుడి చుట్టూ ప్రదక్షణలు చేయించి పూజలు చేస్తారు. అలాగే జాతరలో సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

# విద్యార్థులకు రూ.10 వేలు విలువగల పుస్తకాలు వితరణ

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పట్టణంలోని శివాలయం వీధిలో నిరుపేద విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు తడిచి వరదలో కొట్టుకుపోవడంతో పట్టణానికి చెందిన ఊరె వెంకయ్య ఇందిర దంపతులు సాయితేజ పాఠశాల హెచ్‌ఎం మల్లోజు శ్రీనివాసాచారి అంజలి దంపతులు సంయుక్తంగా 5 మంది నిరుపేద విద్యార్థులకు రూ.10 వేలు విలువ గల పుస్తకాలను సోమవారం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వర్షాల వల్ల నష్టపోయిన విద్యార్థులకు పుస్తకాలు అందించి చదువుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, కాసోజు సూర్యనారాయణ, కంబాల శ్రీనివాస్, ఆకుల రాము, గర్నె శ్రీను, శ్రీదేవి, విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

*నాగారం 09 (ప్రభాతవార్త)*

గణేష్ నవరాత్రి ఉత్సవాలను అందరూ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నాగారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రఘువీర్‌రెడ్డి అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ఆనంద్ గార్డెన్‌లో గణేష్ ఉత్సవాల శాంతి కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గణేష్ విగ్రహాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. విగ్రహాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఉత్సవ కమిటీలను ఆదేశించారు. మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్ల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్ద డిజెలు సౌండ్ బాక్స్‌లు ఏర్పాటు చేసినట్లయితే కేసు నమోదు చేసి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఓ ధారా శ్రీనివాస్, ఎస్ఐ ఐలయ్య, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సామాజిక నాయకులు, ఉత్సవ కమిటీల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




# నేడు చాకలి ఐలమ్మ వర్ధంతి

*నాగార్జునసాగర్ 09 (ప్రభాతవార్త)*

వీరనారి, ఉద్యమమే ఊపిరిగా పేదల అభివృద్ధే ధ్యేయంగా వెట్టి చాకిరీ విముక్తిని పారదోలి భూమి కోసం భుక్తి కోసం పోరాడిన ధీశాలి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని నేడు మంగళవారం నాడు హిల్ కాలనీ విజయ విహార నందు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని పత్రికా విలేకర్లు, ఐలమ్మ అభిమానులు తప్పక హాజరుకావాలని రజక సంఘం అధ్యక్షుడు బూషరాజుల కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని అందరు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

*తిరుమలగిరి 09 (ప్రభాతవార్త)*

తిరుమలగిరి బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో 11న (బుధవారం) ఉదయం 10 గంటలకు తిరుమలగిరి బస్ డిపో సాధన సమితి కొరకు తిరుమలగిరి బస్టాండ్ నుండి ఎక్స్ రోడ్డు మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని బస్ డిపో సాధన కమిటీ చైర్మెన్ కడెం లింగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బైక్ ర్యాలీ బస్ డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉంటుంది. ఇది ఏ ఒక్కరి ప్రయోజనాల కోసం జరిగేది కాదు. ఈ ప్రాంత ప్రజలందరి కోసం బస్ డిపో ఏర్పాటైతే తిరుమలగిరి మండలం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందనే ఆకాంక్షతో ఏర్పాటు చేస్తున్నామని ప్రజలందరు సకాలంలో హాజరై ఈ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త)*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వాగంరెడ్డి శంభిరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**- ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డి**

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త)*

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఆర్డీవో శ్రీనివాసులు, కోదాడ డీఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ టౌన్‌హాల్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శోభాయాత్ర నిర్వహణ విషయమై అధికారులు, స్థానిక నాయకులు, పుర ప్రముఖులతో శాంతియుత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి సంఘర్షణ వాతావరణం లేకుండా, ట్రాఫిక్‌కు సహకరిస్తూ గణేష్ నిమజ్జన యాత్రలను నిర్వహించుకునేలా ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు,మున్సిపల్ కమీషనర్లు యాకూబ్ పాషా, అశోక్‌రెడ్డి, తహసిల్దార్ నాగేందర్, ఫైర్ ఆఫీసర్ సుబ్బరామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, ఎస్ఐ జి.ము త్తయ్య, కౌన్సిలర్లు, నియోజకవర్గ తహసిల్దార్లు, ఎంపిడివోలు, ఎస్ఐలు, నీటిపారుదలశాఖ ఏఈలు, ఇతర అధికారులు,ఉత్సవ కమిటి నిర్వాహకులు పాల్గొన్నారు.



## కాళోజీ ఆశయాలను అమలు చేయాలి

*మేళ్లచెరువు సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త)*



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమాలలో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ పవిత్రకాళోజీ ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని కోరారు. కాళోజీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తిరునగరు గోపి, అబ్దుల్ సుభాని, చంద్రకళ, అబ్దుల్ రహమాన్, రామిశెట్టి శ్రీనివాస్, శైలజ, చక్రవర్తి, కృష్ణవేణి, అశ్విని, ఈశ్వరమ్మతో పాటు పలుశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవాసవి మాత అమ్మవారికి సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త)*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల శ్రీవాసవి భవన్‌లో సోమవారం గణపతి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా శ్రీవాసవి మాత అమ్మవారికి, గణపతిస్వామివారికి సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణభజనలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. తవ్వ ధనుంజయ, నాళ్ల కృష్ణ, దాసా శంభయ్య, సతీష్, మారం అమరప్రసాదరావు, నకిరెకంటి శ్రీనివాసరావు, విడాల వెంకటేశ్వర్లు దంపతులు పీటలపై ఆశీనులైపూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుదర్శన ం ప్రసాదాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే గర్భిణీలకు సంపూర్ణ ఆరోగ్యం

*మేళ్లచెరువు సెప్టెంబర్ 9 (ప్రభాతవార్త)*

మండలంలోని హేమ్లతండా, జగ్గుతండ, కప్పలకుంటతోపాటు పలు గ్రామాలలో సోమవారం జరిగిన పోషణ అభియాన్ మాసోత్సవ కార్యక్రమాలలో అంగన్వాడీ సూ పర్ వైజర్లు దేవిశెట్టి రమణ, గుగులోతు రజిని మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సంపూ ర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని, అంగన్వాడీ కేంద్రాలలో ఉచితంగా అందజేస్తున్న పోషకాహారాలను సద్వినియోగ ం చేసుకోవాలని, ప్రతి గర్భిణీ అంగన్వాడీ కేంద్రా లలో పోషకాలు గల భోజనం చేయాలని, గర్భిణీ సమయంలో 12 కేజీల బరువు పెరగాలన్నారు. అన్ని రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమ లలో కనిశెట్టి నాగేంద్రబాబు, నీల, జయమ్మ, శైల, జ్యోతి, వెంకటరమణ, చంద్రకళ, పద్మ, లక్ష్మి, రామేశ్వరి, సిరితోపాటు పెద్ద సంఖ్యలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.



# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి

*నాగార్జునసాగర్ 09 (ప్రభాతవార్త)*



నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ నాగరాణి ఆదాసు విక్రమ్ ఆధ్వర్యంలో సోమవారం కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ దండు శ్రీను ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీడియా అకాడమీ చైర్మెన్‌ను కలిసిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి 09 (ప్రభాతవార్త)*



రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని తుంగతుర్తి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. ఆయన హైదరాబాదులో మీడియా అకాడమీ చైర్మెన్ కె.శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న విలేకరులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన తెలిపారు.

## బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు ఘనంగా సన్మానం

భువనగిరి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల(బీసీ) కమిషన్ చైర్మన్‌గా జీ.నిరంజన్ సభ్యులుగా రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మిలను ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ కుమార్ రెడ్డిలు పాల్గొని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులను ఘనంగా సత్కరించారు. భువనగిరి పార్లమెంట్ నుండి ఇద్దరు సభ్యులను బీసీ కమీషన సభ్యులుగా నియమించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం

-యెల్లంల సంజీవరెడ్డి

మోటకొండూర్ ప్రభాతవార్త:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్‌ని, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ.. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడితే పదవవులు దక్కుతాయని చెప్పడానికి మహేష్ కుమార్ గౌడ్ నియామకమే చక్కటి ఉదాహరణ అని అన్నారు. మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మిషన్ భగీరథలో గత ఎనిమిది సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని సోమవారం సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.శ్రీను అధ్యక్షతన పట్టణంలోని స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు, సంపత్ కుమార్, కుమారస్వామి, నాయకులు పంబేర ఉపేందర్, మహేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా మదార్ గౌడ్

మోటకొండూర్ ప్రభాతవార్త:







ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా కాటపల్లి గ్రామానికి చెందిన పచ్చిమట్ల మదార్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లుగా మండల కేంద్రానికి చెందిన తండ పాండురంగయ్య, మాటూరు గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేష్ గౌడ్‌లను ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. తమ నియామకమునకు సహకరించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని వేపలసింగారంలోని మిట్టగూడెంలో



గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని 10వ వార్డులో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి 500 మంది గ్రామస్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన గ్రామ మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, సారెడ్డి భాస్కర్‌రెడ్డి పద్మ దంపతులను ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వినాయక చవితి ఉత్సవాలను గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవాలలో అందరు మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. స్వామివారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి గ్రామంలో పాడి పంటలు బాగుండాలని పూజలు చేశామన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు, మహిళ భక్తులు, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 5వ వార్డులో గణేష్ ఉత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని 5వ వార్డులో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించారు. సోమవారం స్వామివారి మండపం వద్ద పీటలపై మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఎరగాని శ్రీనివాస్ జయలక్ష్మి దంపతులు కూరు చ్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎరగాని గురవయ్య జయలక్ష్మి, ఎరగాని సత్యనారాయణ ఉమ, ముసుగుల పాపిరెడ్డి విజయలక్ష్మి, బొబ్బ ఈశ్వర్‌రెడ్డి పద్మ, వట్టికూటి వెంకటేశ్వర్లు పద్మ, కల్లు కృష్ణారెడ్డి హరిత, ఆకారపు శ్రీనివాసాచారి పద్మావతి, మామిడి ప్రసాద్ జ్యోతి, తురక రామాంజనేయులు శ్రావణి పాటు పలువురు భక్తులు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పీఆర్టీయుటీఎఫ్

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఉపాధ్యాయ సంక్షేమం కోసం పిఆర్టీయు నిరంతర పోరాటాలు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే పూల రవీందర్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో టీఆర్టీయు టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవలనే పదోన్నతులు బదిలీలు జరిపించడం జరిగిందని, అతి త్వరలో ఎస్జీటీలకు ప్రమోషన్లు ఇప్పించి ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలుగా నియామకం చేపిస్తామని తెలిపారు. మండల కమిటీ అధ్యక్షునిగా భూషెట్టి విష్ణు, ప్రధాన కార్యదర్శిగా సంకేపల్లి సంపత్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షునిగా అందం శ్రీధర్, మహిళా ఉపాధ్యాయురాలు అరుణ, మహిళా కార్యదర్శి మమత, కార్యదర్శి యాకూబ్ పలీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టియు టీఎస్ మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులు వల్ల ఉపేందర్ రావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామ్మోహన్‌రావు, వెంకటయ్య, జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పైల కర్ణాకర్ రెడ్డి, జిల్లా మాజీ గౌరవ అధ్యక్షుడు మంద సోమరాజు, మండల విద్యాధికారి జాంగిటి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, జీహెచ్ఎం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘ భవనంలో పూజలు అందుకుంటున్న గణనాధుడు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాధునికి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉప్పల రమేష్ దంపతులు పూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. రఘునాధపురం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ది లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పట్టణంలోని ఆర్యవైశ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. మహిళలు మంగళహారతులతో హాజరయ్యారు.

## గరిక మాలతో ఆదిదేవునికి ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట పట్టణ కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి త్సవాల విఘ్నేశ్వరునికి సోమవారం గరికపాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్చారణాలు చేయగా ఉప్పల రమేష్ స్వప్న దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుడమ సత్యనారాయణ, ఉప్పల శ్రీనివాసులు, పెద్ది సంతోష్, నంగునూరు జగదాంబ, చిన్నం సుజాత తదితరులు పాల్గొన్నారు. పూజల అనంతరం తీర్థప్రసాద వితరణ ఆశీర్వచన కార్యక్రమం జరిగింది.



# సాంకేతిక నైపుణ్యతతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

### ఎమ్మెల్యే బిఎల్అర్




*మిర్యాలగూడ, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త*

విద్యార్థినిలు వ్యక్తి గత లక్ష్యాలను సాంకేతిక నైపుణ్యాభివృద్ధిని వినియోగించుకొని నిర్ధేశించుకున్న నిర్ధేశిత లక్ష్యసాధనకు ప్రణాళికబద్ధంగావిద్యనభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. సోమవారం స్థానిక మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డే సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యాభ్యాసంలో అడ మగ తేడా లేకుండాఅందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను స్వయం శక్తితో సమాజంలో గొప్ప పౌరులుగా ఎదగాలన్నారు. డిసిసి కేతావత్ శంకర్నాయక్మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యనభ్యసించేందుకు అందుబాటులో మహిళలకు ప్రత్యేకంగా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రముఖ వ్యక్తి గత మానసిక నిపుణులు సుమన్ బొక్రే మాట్లాడుతూ విద్యార్థినులు ఎలాంటి వత్తిడికి లోను కాకుండా మానసిక ధైర్యంతో ఒత్తిడిలను అధిగమించి ముందుకెళ్లాలన్నారు. అంతకుముందు సీనియర్ విద్యార్థినిలు బిటెక్ మొదటి సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థినిలకు శుభాకాంక్షలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్అలీ, డైరెక్టర్ షహలాబూతుల్, ఏజాస్, వైస్ ప్రిన్సిపాల్ వాణి, మగ్దూం, చావుస్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినిలుతదితరులు పాల్గొన్నారు.

# చెరువులు, కుంటలలో నిమజ్జనం చేసుకోవాలి

### - ప్రమాదాలకు దూరంగా ఉండాలి

### - ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్



*ప్రభాతవార్త, సూర్యాపేట:*

జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, ప్రతి మండపాన్ని గ్లోబల్ జియో ట్యాగింగ్ చేసి పర్యవేక్షణ చేస్తున్నాము అని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. త్రాగునీటి అవసరాల కోసం ఉపయోగించే నీటిలో గణేష్ విగ్రహాలు నిమర్జనం చేయవద్దు, ముఖ్యంగా సాగర్ కాల్వ, శ్రీరామ్ సాగర్ కాల్వల్లో విగ్రహాలు నిమర్జనం చేయవద్దు అని ఎస్పీ కోరారు. గణేష్ విగ్రహాల తయారీలో ఉపయోగించే పిఓపి రంగుల వల్ల నీరు కలుషితమై ప్రజల ఆరోగ్యాలకు హాని కలిగే అవకాశం ఉన్నది అన్నారు. గ్రామాలు, పట్టణాలు, కాలనీల్లో ఏర్పాటు చేసే గణేష్ విగ్రహాలను స్థానికంగా అందుబాటులో ఉండే చురువులు, కుంటలలో నిమర్జనం చేసుకోవాలి అని కోరారు. నిమర్జనం కోసం వాహనాల్లో ఎక్కువ దూరం ప్రయాణం చేయడం కూడా ప్రమాదకరమైనది అని అన్నారు. నిమర్జనం సమయంలో పిల్లలను, మహిళలను, వృద్ధులను వాహనాల్లో ఎక్కించవద్దు, డిజేలు ఉపయోగించవద్దు, బాణాసంచా కాల్చవద్దు అని ఎస్పీ కోరారు.

# దివిస్ కంపెనీ ఆగడాల నుండి ఆరెగూడెం ప్రజలను కాపాడాలి

### -భువనగిరి కలెక్టరేట్ ముందు ధర్నా

### -కలెక్టర్ హనుమంతు కే.జెండగేకు వినతి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



దివిస్ కంపెనీ ద్వారా వెలువడే విషవాయువు, వ్యర్ధ రసాయనాల నుండి ఆరెగూడెం గ్రామ రైతుల పంటలను, ప్రజలను కాపాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆరెగూడెం గ్రామానికి చెందిన రైతులు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. అనంతరం జిల్లా కలెక్టరన హనుమంతు కే.జెండగేకు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న దివిస్ కంపెనీ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే, జిల్లాకు చెందిన మంత్రులు స్పందించి ఆరెగూడెం గ్రామ ప్రజలకు న్యాయం చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని, క్షేత్రస్థాయిలో ఆరెగూడెం గ్రామానికి వచ్చి జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకోగా క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంగ నరసింహులు, చీరిక సంజీవరెడ్డి, అలివేలు, నాయకులు గంగదేవి సైదులు, బబ్బురి పోశెట్టి, మాయ కృష్ణ, రాగీరు కిష్టయ్య, మచ్చ భాస్కర్, పల్లె మధుకృష్ణ, యాట బాలరాజు, పల్లె శివ, ఆకుల ధర్మయ్య, పొట్ట శ్రీను, కస్తూరి శంకరయ్య, బోయ యాదయ్య, బోదాసు వెంకటేశం, హోటలన మారయ్య, బందెల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

మిషన్ భగీరథలో గత ఎనిమిది సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని సోమవారం సీఐటీయు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.శ్రీను అధ్యక్షతన పట్టణంలోని స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు, సంపత్ కుమార్, కుమారస్వామి, నాయకులు పంబేర ఉపేందర్, మహేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో భక్తిశ్రద్ధలతో గణేశుడికి విశేష పూజలు

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ మండల కేంద్రంలోని శివాలయంలో ఏర్పాటచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విగ్రహ దాత ఉప్పలంచి శంకర్ గుప్తా నందిని, నివాస్, వల్లిక కుటుంబ సభ్యులు సోమవారం ఉదయం భక్తిశ్రద్ధలతో గణేశునికి వేద పండితులచే విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినాయకుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాధుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో చైతన్యం తెచ్చిన మహనీయుడు కాళోజి

### - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

*ప్రభాతవార్త, సూర్యాపేట:*



ప్రజల్లో సామాజిక రాజకీయ చైతన్యాన్ని తతీసుకువచ్చిన మహనీయుడు కాళోజి కృషి మరువలేనిదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టర్ చాంబర్ నందు శ్రీ కాళోజి నారాయణ రావు జయంతి (తెలంగాణ భాష దినోత్సవం)ని నిర్వహించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అదనపు కలెక్టర్ బి ఎస్ లతతో కలసి కాళోజి నారాయణ రావు ఫోటోకి పూల మాల వేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాళోజి రచనల స్ఫూర్తి ఇమిడి ఉందని అందుకే కాళోజి జయంతిని తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకోవటం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. కాళోజి గ్రంధాలయం ఉద్యమంలో పాల్గొన్నారని, నిజాం పాలనలో ప్రజల తరుపున ప్రశ్నించి ప్రజల మనస్సులు పొందారని, తెలంగాణతో కాళోజికి విడదీయరాని సంబంధం ఉందని, కాళోజి సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసిఈఓ అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, సంక్షేమ అధికారులు అనసూర్య, శంకర్, లత, జగదీశ్వర్ రెడ్డి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాకాల క్రిస్టఫర్‌కు నేషనల్ అవార్డుతో జిపిఎస్ వల్లూరి ఫౌండేషన్ సత్కారం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం కుర్రారం గ్రామంకు చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పాకాల క్రిస్టఫర్‌ను జిపిఎస్ వల్లూరి ఫౌండేషన్ నేషనల్ అవార్డు ప్రకటించి సత్కరించారు. సోమవారం వివరాలు తెలుపుతూ రవీంద్రభారతిలో గురుపూజోత్సవం పురస్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 136 వ జయంతి సందర్భంగా ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ జీపీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ అవార్డ్స్ సెర్మనీ 2024 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలు అందించిన ప్రముఖులు అనేకమందికి జిపిఎల్ వల్లూరి ఫౌండేషన్ తరపున ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. కుర్రారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వృత్తిలో అనేక సేవలందించిన పాకాల క్రిష్టఫర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, ప్రముఖ సినీ నటుడు సుమన్, అలనాటి హీరోయిన్ పూర్ణిమ, జిపిఎస్ వల్లూరి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు విఆర్ శ్రీనివాస్ రాజు, జీపీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి సుధాకర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యాంకర్ కాచే కృష్ణవేణి తదితరులు ఉన్నారు. అవార్డు అందుకున్న పాకాల క్రిస్టఫర్‌ను రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. అవార్డు ఇచ్చిన నిర్వాహకులకు కృతజ్ఞతలు చెప్పారు.

# మీ సేవలో ఓపెన్ కాని సదరం దరఖాస్తుల లాగిన్

*రాజాపేట ప్రభాతవార్త:*

సెప్టెంబర్ మాసంలో ప్రత్యేక అవసరాలు గలవారు దివ్యాంగుల సర్టిఫికెట్ కోసం సదరం దరఖాస్తు లాగిన్ మీ సేవలో సోమవారం ఓపెన్ కాలేదు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా వెలువడిన ఉత్తర్వుల ప్రకారం 9వ తేదీ ప్రత్యేక అవసరాలు గలవారు దరఖాస్తు చేసుకోవాలని, రెండు రోజుల ముందు విడుదల చేయగా, సోమవారం ఉదయం మీసేవ కేంద్రాల వద్ద వచ్చిన వారికి నిరాశ ఎదురయింది, దరఖాస్తు చేసుకునే లాగిన్ ఓపెన్ కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించలేదు.